# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 150, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -19 - ఆగష్టు - 2025


## దీపావళికి 'డబుల్ బొనాంజా'

### ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ




### వాహనదారులకు కేంద్రం శుభవార్త... దీపావళికి చౌకగా కార్లు, బైకులు!

భారీగా తగ్గనున్న కార్లు, ద్విచక్ర వాహనాల ధరలు

28 శాతం జీఎస్టీ శ్లాబును 18 శాతానికి తగ్గించేందుకు కేంద్రం ప్రతిపాదన

మధ్యతరగతి, సామాన్యులకు ఊరట కల్పించడమే లక్ష్యమన్న కేంద్రం

సెప్టెంబర్‌లో భేటీ కానున్న జీఎస్టీ కౌన్సిల్, తుది నిర్ణయానికి అవకాశం

ఢిల్లీ: పండగ సీజన్‌కు ముందు సొంత వాహనం కొనాలనుకునే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించనుంది. మిగతా..2లో

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను

# గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి





'బీహార్‌లోనే కాదు.. తెలంగాణలో ఓటు చోరీ చేసేందుకు కుట్ర జరుగుతోంది. ఆ కుట్ర చేసేవారి భరతం పడదాం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓట్ చోరీ అంశంలో తప్పు చేసినవారిని వదిలేసి..తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది. ఇది ఎంతవరకు న్యాయమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

- పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్న సీఎం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్: గత ప్రభుత్వాలు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను మైనింగ్ లీజుకు ఇచ్చాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తద్వారా జనగామ జిల్లాలోని ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలిపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పాపన్న విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.



బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారని అన్నారు. చరిత్ర కలిగిన కోటలను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని రేవంత్ రెడ్డి తెలిపారు. గాంధీ కుటుంబం ఈ దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మా గాంధీ నిరూపించారని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఆయన గుర్తు చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఉద్దేశంతో సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు. మిగతా..2లో




### రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి

- రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయింది
- 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టింది
- పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ.. రేవంత్ చేతకానితనం వల్ల బూడిదలో పోసిన పన్నీరుగా మారింది

2లో

### భారీవర్షాలు బీభత్సం సృష్టించే అవకాశం.. అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్: భారీ వర్షసూచనతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు. నేడు ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీవర్ష సూచన ఉందని చెప్పారు. మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయిలో భారీవర్షాలు కురుస్తున్నాయన్నారు.. సహాయక చర్యల కోసం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించే అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

## తెలంగాణలో సంస్కరణలు.. దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి


2లో

హైదరాబాద్: తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో

## యుద్ధం ముగియాలంటే క్రిమియా, నాటో ఆశలు వదులుకోవాలి


2లో

ఉక్రెయిన్ ఆ రెండూ వదులుకోవాల్సిందే.. అప్పుడే గంటల్లో యుద్ధం ఆగిపోతుంది

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సోషల్ మీడియా ద్వారా స్పష్టమైన సందేశం

వైట్‌హౌస్‌లో జెలెన్‌స్కీ, ఐరోపా నేతలతో ట్రంప్ కీలక భేటీ

పుతిన్ డిమాండ్లకే ట్రంప్ మొగ్గు చూపుతున్నారని ఐరోపా దేశాల ఆందోళన

శాంతి ఒప్పందంలో భాగంగా భూభాగాలను వదులుకోవాలని అమెరికా సూచన

# ఏపీలో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలి

### కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

ఇటీవల ఏపీ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలను మంత్రికి తెలియజేసిన లోకేశ్

ఏపీ అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి వివరణ



అమరావతి: ఏపీ నుంచి ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డాటా సిటీ ఏర్పాటుకు కేంద్ర సహకారం అందించాలని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ఈ రోజు కేంద్ర విదేశాంగశాఖ మంత్రితో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డేటా సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఏపీ టెక్నాలజీ హబ్ గా తయారవుతుందని చెప్పారు. దీనికి సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించాలని, సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏపీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఏపీలో జాతీయ, మిగతా..2లో

## ఏపీకి 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు

ఢిల్లీలో కేంద్రమంత్రి నడ్డాతో నారా లోకేశ్ భేటీ... ఏపీకి కీలక హామీలు


2లో

- ఈ నెల 21 నాటికి యూరియా సరఫరా చేస్తామని హామీ
- రాష్ట్రంలో ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం
- విశాఖ నిపర్‌కు శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయాలని వినతి



2లో

## పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

పార్టీ వర్గాలతో సూపర్ సిక్స్ పథకాలపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు

తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్న సీఎం చంద్రబాబు

## మోదీ - షాలకు ఈసీ సాయం చేస్తోంది

### కేంద్రంపై రాహుల్ ఫైర్

ఎన్నికల సంఘాన్ని ఏమీ అనడానికి వీల్లేకుండా చట్టం తెచ్చారు

ఈసీపై చర్యలకు అవకాశం లేకుండా 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకొచ్చిందన్న రాహుల్ గాంధీ

"ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రాన్ని కాపాడడం కోసమే తమ పోరాటమని వ్యాఖ్య

ఢిల్లీ: ఎన్నికల సంఘాన్ని ఏమీ అనడానికి, ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలులేకుండా కేంద్రం 2023లో ఓ చట్టాన్ని తీసుకువచ్చిందనిబీ ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ సాయం చేయడం వల్లే ఇలా చట్టం చేసిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకలపై ప్రతిపక్షాల ఆరోపణల పట్ల ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర మిగతా..2లో





2లో

## వాయుగుండంగా మారిన అల్పపీడనం...

- మంత్రులు అనగాని, గొట్టిపాటి కీలక ఆదేశాలు
- అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రులు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశాలు
- ఐదు రోజుల పాటు సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచన

## కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి నిర్మలా సీతారామన్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మంత్రి లోకేశ్ భేటీ



మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్

ఏపీకి ఆర్థిక సాయంపై కేంద్రానికి కృతజ్ఞతలు

రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివరణ


2లో

## భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...

భారత్ చర్య ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చినట్టేనని ఆరోపణ

రష్యా, చైనాలతో భారత్ సన్నిహితంగా ఉంటోందన్న వైట్‌హౌస్ సలహాదారు

వ్యూహాత్మక భాగస్వామిగా ఉండాలంటే అందుకు తగ్గట్టు నడుచుకోవాలని సూచన

అమెరికా ఆరోపణలను తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ

అమెరికా, ఐరోపా దేశాలూ రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని కౌంటర్

శుభోదయం!
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

జనరల్ న్యూస్

మంగళవారం - 19 - ఆగష్టు - 2025

# రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత, సీఎం రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో పరిశ్రమలు తెలంగాణ నుంచి పారిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయిందని విమర్శించారు. ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టిందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ.. రేవంత్ చేతకానితనం వల్ల బూడిదలో పోసిన పన్నీరుగా మారిందన్నారు. ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా అని కేటీఆర్ మండిపడ్డారు.

ఇదొక "చెత్త" సర్కారు!

రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్తకుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయని ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు కేటీఆర్ "ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం "ఆర్ఆర్ ట్యాక్స్" వసూళ్లలో బిజీగా ఉన్నారు! ' అని విమర్శించారు.

# భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక
## రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...

ఢిల్లీ: రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో భారత్‌పై అమెరికా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్య హోదాపై ప్రభావం పడుతుందని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. తమను అన్యాయంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని, అమెరికా సహా ఐరోపా దేశాలు కూడా రష్యాతో ఇప్పటికీ వాణిజ్యం చేస్తున్నాయని గుర్తు చేసింది. 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనడం వల్ల, పరోక్షంగా ఉక్రెయిన్‌పై మాస్కో చేస్తున్న యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నట్టే అవుతుందని ఆయన ఆరోపించారు. "భారత్ ఒకే సమయంలో రష్యా, చైనాలతో సన్నిహితంగా మెలుగుతోంది. అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగాలనుకుంటే, అందుకు తగినట్టుగా భారత్ ప్రవర్తించడం మొదలుపెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. నవారో చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు కూడా రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. భారత్-అమెరికా మధ్య 25-29 తేదీల్లో జరగాల్సిన వాణిజ్య చర్చలు రద్దయిన తర్వాత పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లు ఈ నెల 27 నుంచి అమలులోకి రానున్నాయి. దీంతో భారత వస్తువులపై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరనున్నాయి.

# ఏపీలో భారీ వర్షాలు..
## వాయుగుండంగా మారిన అల్పపీడనం...

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడటంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసింది. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ వేర్వేరుగా సమీక్షలు నిర్వహించి, క్షేత్రస్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రానున్న ఐదు రోజుల పాటు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతాలతో పాటు తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద పరిస్థితిని నిరంతరం గమనిస్తూ, అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు మంత్రి ఆదేశాలిచ్చారు. ప్రజల ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మరోవైపు, రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల విద్యుత్ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కరెంట్ స్తంభాలు దెబ్బతింటే తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తనకు నివేదికలు పంపాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి గట్టిగా సూచించారు.

# పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలకు పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను సమర్ధవంతంగా తిప్పికొట్టాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, ప్రజల నుంచి వస్తున్న స్పందనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకంపై నిర్వహించిన ర్యాలీలు, ప్రచార కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణ సేవలకు (స్త్రీశక్తి పథకం) అన్ని ప్రాంతాల్లో ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందని పార్టీ విభాగాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. దీనిపై సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. ప్రజల్లో పథకాలపై పెరుగుతున్న విశ్వాసం ప్రభుత్వానికి మరింత మేలు చేస్తుందని అన్నారు.

### వైసీపీ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం

వైసీపీ, అనుబంధ మీడియా ఉచిత బస్సు పథకం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తోందని పార్టీ వర్గాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చాయి. దీనిపై స్పందించిన చంద్రబాబు నాయుడు.. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నేతలకు సూచించారు. పథకాల అమలులో ఎమ్మెల్యేలు, మంత్రులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకం అవ్వడం ద్వారానే ప్రభుత్వ పథకాలకు విశ్వసనీయత పెరుగుతుందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# యుద్ధం ముగియాలంటే
## క్రిమియా, నాటో ఆశలు వదులుకోవాలి

అమెరికా: రష్యాతో యుద్ధాన్ని ముగించాలంటే ఉక్రెయిన్ రెండు కీలకమైన అంశాలను వదులుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా ఆక్రమించిన క్రిమియాను తిరిగి దక్కించుకోవాలనే ఆలోచనను, నాటో కూటమిలో చేరాలనే ఆశను విరమించుకుంటే యుద్ధం దాదాపు తక్షణమే ముగిసిపోతుందని ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సూచించారు. ఈ రోజు జెలెన్‌స్కీ, పలువురు ఐరోపా అగ్రనేతలతో వైట్‌హౌస్‌లో జరగనున్న అత్యంత కీలక సమావేశానికి ముందు ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తలుచుకుంటే యుద్ధాన్ని వెంటనే ఆపవచ్చు. లేదా పోరాటాన్ని కొనసాగించవచ్చు. కానీ ఒబామా హయాంలో కోల్పోయిన క్రిమియా తిరిగి రాదు. ఉక్రెయిన్ నాటోలో చేరలేదు. కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు" అని ఆయన పేర్కొన్నారు. ఈ షరతులు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎప్పటినుంచో పెడుతున్న డిమాండ్లకు దగ్గరగా ఉండటంతో ఐరోపా దేశాల్లో ఆందోళన మొదలైంది. సోమవారం జెలెన్‌స్కీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, జర్మనీ నేత ఫ్రెడ్రిక్ మెర్జ్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ వంటి అగ్రనేతలు వైట్‌హౌస్‌కు రానున్నారు. ఈ భేటీలో పుతిన్ షరతులను అంగీకరించేలా జెలెన్‌స్కీపై ట్రంప్ ఒత్తిడి తీసుకురావొచ్చని వారు ఆందోళన చెందుతున్నారు. శాంతి ఒప్పందంలో భాగంగా అమెరికా ఎలాంటి భద్రతా హామీలు ఇస్తుందనే దానిపై స్పష్టత కోరాలని ఐరోపా నేతలు భావిస్తున్నారు. ఇటీవలే అలస్కాలో ట్రంప్, పుతిన్‌తో సమావేశమయ్యారు. ఆ తర్వాత యుద్ధ విరమణ కాకుండా పూర్తిస్థాయి శాంతి ఒప్పందంపై దృష్టి పెట్టినట్టు ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందంలో భాగంగా తూర్పు ఉక్రెయిన్‌లోని డాన్‌బాస్ ప్రాంతం (దొనెట్స్క్, లుహాన్స్క్) పూర్తి నియంత్రణను రష్యాకు అప్పగించి, బదులుగా దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్, జపోరిజియా ప్రాంతాల్లో రష్యా దాడులను నిలిపివేయాలనే ప్రతిపాదనను ట్రంప్ సమర్థించినట్లు సమాచారం. ఈ పరిణామాలపై జెలెన్‌స్కీ స్పందిస్తూ, పుతిన్ ఇచ్చే హామీల కంటే ట్రంప్ ఇచ్చే భద్రతా హామీలే తమకు ముఖ్యమని అన్నారు. మరోవైపు, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ మాట్లాడుతూ, రష్యా ప్రతిపాదిస్తున్న శాంతి కేవలం ఉక్రెయిన్ లొంగిపోవడమే అవుతుందని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలను రష్యా తీవ్రంగా ఖండించింది. ఏదేమైనా, ఈ రోజు జరగనున్న వైట్‌హౌస్ సమావేశం ఉక్రెయిన్ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి
## నిర్మలా సీతారామన్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారానికి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, ప్రభుత్వ ప్రాధాన్యతలను నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తలపెట్టిన కొత్త ప్రాజెక్టులకు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా లోకేశ్ ఆమెను కోరారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నారా లోకేశ్ ఇవాళ ఢిల్లీ పర్యటనలో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన

# ఏపీకి 29 వేల మెట్రిక్ టన్నుల
## యూరియా కేటాయింపు

అమరావతి: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి జేపీ నడ్డాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ముమ్మరంగా వ్యవసాయ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో యూరియా కొరత ఉందని, వెంటనే రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించాలని కోరారు. దీనిపై కేంద్రమంత్రి నడ్డా స్పందిస్తూ... ఈనెల 21నాటికి ఆంధ్రప్రదేశ్ కు 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని, రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో స్థానిక పరిశ్రమల అభివృద్ధి, యువతకు ఉపాధి కోసం ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు సహకారం అందించాలని మంత్రి లోకేశ్ కోరగా, జేపీ నడ్డా ఆమోదం తెలిపారు. విశాఖపట్నంలో నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన 100 ఎకరాల భూమి సిద్ధంగా ఉందని లోకేశ్ చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 14 నెలలుగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని లోకేశ్ ఈ సందర్భంగా కేంద్రమంత్రికి వివరించారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సహకారం అందించాలని విజ్ఞప్తిచేశారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం, అమరావతి రాజధాని పనులు మళ్లీ పట్టాలెక్కాయని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.

# దీపావళికి 'డబుల్ బొనాంజా'

ఢిల్లీ: పండగ సీజన్‌కు ముందు సొంత వాహనం కొనాలనుకునే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించనుంది. కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రస్తుతం ఉన్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను గణనీయంగా తగ్గించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ దీపావళికి సామాన్యులకు 'డబుల్ బొనాంజా' అందిస్తామని, వస్తువుల ధరలు తగ్గేలా జీఎస్టీలో సంస్కరణలు తీసుకొస్తామని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించడంతో ఈ వార్తకు మరింత ప్రాధాన్యత చేకూరింది. ప్రస్తుతం దేశంలో అమలవుతున్న నాలుగు అంచెల జీఎస్టీ విధానాన్ని రెండు శ్లాబులకు పరిమితం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. 5 శాతం, 18 శాతం శ్లాబులను మాత్రమే కొనసాగించాలని తన ప్రతిపాదనను జీఎస్టీ కౌన్సిల్‌కు పంపింది. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన ఈ కౌన్సిల్ సెప్టెంబర్‌లో సమావేశమై ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మార్పులు అమలైతే ప్రస్తుతం 28 శాతం పన్ను పరిధిలో ఉన్న అనేక వస్తువులు, ముఖ్యంగా కార్లు, బైకులు 18 శాతం శ్లాబులోకి వస్తాయి. ప్రస్తుతం ప్యాసింజర్ కార్లపై 28 శాతం జీఎస్టీతో పాటు ఇంజిన్ సామర్థ్యం, పొడవును బట్టి 1 శాతం నుంచి 22 శాతం వరకు పరిహార సెస్సు విధిస్తున్నారు. దీనివల్ల మొత్తం పన్ను భారం 50 శాతం వరకు ఉంటోంది. అదేవిధంగా, ద్విచక్ర వాహనాలపై కూడా 28 శాతం జీఎస్టీ అమలవుతోంది. కొత్త విధానంలో 12 శాతం, 28 శాతం శ్లాబులను తొలగించనుండటంతో మాస్ మార్కెట్ కార్లు, బైకుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. అయితే, లగ్జరీ కార్లు వంటి కొన్ని వస్తువులపై 40 శాతం వరకు ప్రత్యేక పన్ను విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. ఈ దీపావళికి ప్రజలకు మేం ఓ బహుమతి అందిస్తున్నామని, సామాన్యులకు అవసరమైన వస్తువులపై పన్నులు భారీగా తగ్గుతాయని ప్రధాని మోదీ తెలిపారు. "దీనివల్ల రోజువారీ వస్తువులు చాలా చౌకగా మారతాయి. ఇది ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది" అని ఆయన వివరించారు. పెరిగిన ఉత్పాదక వ్యయం, అధిక వడ్డీ రేట్ల కారణంగా కొన్నేళ్లుగా ఎంట్రీ-లెవెల్ కార్లు, బైకుల అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో పన్నులు తగ్గించాలని మారుతీ సుజుకీ, హీరో మోటోకార్ప్ వంటి ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలు చాలాకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. జీఎస్టీ తగ్గింపు వార్తల నేపథ్యంలో నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఒక్కరోజే 4.61 శాతం మేర లాభపడటం గమనార్హం.

# ఏపీలో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలి

మొదటి పేజి తరువాయి

ఏపీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్కిల్ కాంక్లేవ్ నిర్వహణలో భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వలస కార్మికులకు ఓవర్సీస్ ట్రైనింగ్, మైగ్రేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్ ట్రాక్ అనుమతులతో పాటు నిధులు మంజూరు చేయాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలు.. వివిధ రంగాల్లో రాష్ట్ర అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి లోకేశ్ వివరించారు. దీనికి మీ పూర్తి సహకారం కావాలని లోకేశ్ మంత్రి జైశంకర్‌ను కోరారు. ఏపీకి చెందిన సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10 లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8 లక్షలు, ఐరోపా దేశాల్లో 4 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. యూఎస్ లో అక్కడి ప్రజల తలసరి ఆదాయం 70 వేల డాలర్లు కాగా, ప్రవాసాంధ్రుల తలసరి ఆదాయం 1,26,000 డాలర్లుగా ఉందన్నారు. ఐరోపా దేశాలు, ఆస్ట్రేలియా, జపాన్, కొరియా, తైవాన్ లతో మొబిలిటీ, మైగ్రేషన్ భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడంలో కేంద్ర చర్యలు అభినందనీయమని, ప్రపంచ నైపుణ్య రాజధానిగా భారత్ ను తీర్చిదిద్దే ప్రయత్నాలకు ఏపీ పూర్తి మద్దతునిస్తుందని తెలిపారు. కార్మికుల భద్రత, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, రాష్ట్రస్థాయిలో ఆయా ఒప్పందాలను అమలు చేయడంలో ఏపీ ముందంజలో ఉంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ డెవలప్ మెంట్, ఇనిస్టిట్యూషనల్ పార్టనర్ షిప్స్ కోసం నైపుణ్య భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో ఏపీ ప్రభుత్వం చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. ఇందులో రష్యా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి జాయింట్ ట్రైనింగ్ అండ్ ఎసెస్ మెంట్ పై ట్విన్నింగ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. వివిధ పారిశ్రామిక సంస్థలు, ఉద్యోగార్థులను అనుసంధానించే ఏకీకృత వేదికగా నైపుణ్యం పోర్టల్ ను త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. నైపుణ్యం కలిగిన యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలను కల్పించడానికి, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడానికి జపాన్, కొరియా, తైవాన్లతో కలసి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్ షిప్ అరేంజ్ మెంట్ ఉమ్మడి ప్రాజెక్టుల ఏర్పాటుపై దృష్టి సారించామని వివరించారు. ఏపీ యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి రాష్ట్రానికి డేటా షేరింగ్ సహకారాన్ని అందించాల్సిందిగా కేంద్రమంత్రి జైశంకర్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో సంస్కరణలు..
## దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి

హైదరాబాద్: తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా కులగణన చేపట్టామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేశామని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు దేశంలోనూ అమలుకు దారి తీశాయని వివరించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రతి గ్రామం, ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తోందని వివరించారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతం సామాజిక న్యాయమని తెలిపారు.

# మోదీ - షాలకు ఈసీ సాయం చేస్తోంది

బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఆయన ఆరోపణలు చేశారు. బిహార్‌లో ఓట్ల చోరీకి ఇది ఒక మార్గం కావచ్చని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ఎన్నికల సంఘం సహాయం చేస్తోందని విమర్శించారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' తొలిరోజు ముగింపు సభలో రాహుల్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. 2023లో కేంద్రం ఓ చట్టం తీసుకొచ్చింది. దాంతో, ఎన్నికల కమిషనర్లపై కేసులు పెట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే మోదీ, షాలకు ఈసీ సహకరిస్తోందని, ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ విషయంలో ప్రభుత్వం చట్టాన్ని ఎందుకు మార్చిందని ఆయన ప్రశ్నించారు. "ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈసీకి ఎలాంటి పక్షపాతాలు లేవు. అన్ని పార్టీలను సమానంగా చూస్తాం. ఓట్ల చోరీ అని అనవసర అనుమానాలు లేవనెత్తడాన్ని ఖండిస్తున్నాం. రాజ్యాంగ సంస్థలను అవమానించకూడదు. రాహుల్ గాంధీ వారం రోజుల్లోగా దీనిపై అఫిడవిట్ సమర్పించాలి. లేనిపక్షంలో ఆయన ఆరోపణలను నిరాధారమైనవిగా పరిగణిస్తాం" అని స్పష్టం చేశారు.

# ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా..

ఢిల్లీ: దేశంలోనే అత్యంత సంపన్న గణేష్ మండలిగా పేరుగాంచిన ముంబై కింగ్స్ సర్కిల్‌లోని జీఎస్‌బీ సేవా మండల్, ఈ ఏడాది గణేష్ చతుర్థి ఉత్సవాల కోసం భారీ బీమా చేయించింది. ఈ సంవత్సరం ఏకంగా రూ. 474.46 కోట్ల విలువైన బీమా పాలసీని తీసుకోవడం విశేషం. గత ఏడాది ఈ మొత్తం రూ. 400 కోట్లుగా ఉండగా, ఈసారి గణనీయంగా పెరిగింది.

బంగారం ధరలే కారణం

ఈ బీమా కవరేజీ ఇంత పెద్ద మొత్తంలో పెరగడానికి ప్రధాన కారణం బంగారం, వెండి ఆభరణాల విలువ పెరగడమేనని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించే 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాల విలువ అధికంగా ఉంది. గత సంవత్సరం 10 గ్రాముల బంగారం ధర రూ. 77,000 ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,02,000కి చేరింది. ఈ కారణంగానే కేవలం ఆభరణాల రక్షణ కోసం తీసుకున్న 'ఆల్-రిస్క్' పాలసీ విలువ గత ఏడాది రూ. 43 కోట్ల నుంచి ఈసారి రూ. 67 కోట్లకు పెరిగింది.

విభాగాల వారీగా బీమా వివరాలు

ఈ మొత్తం రూ. 474.46 కోట్ల పాలసీలో అధికభాగం వాలంటీర్లు, పూజారులు, వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది వంటి వారి వ్యక్తిగత ప్రమాద బీమా కోసమే కేటాయించారు. దీని విలువ రూ. 375 కోట్లుగా ఉంది. మండపానికి వచ్చే భక్తులు, పండల్, ఇతర నిర్మాణాల రక్షణ కోసం ప్రజా బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) కింద రూ. 30 కోట్ల కవరేజీని తీసుకున్నారు. అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కోసం తీసుకున్న బీమా విలువలో మార్పు లేదు. ఇది గత సంవత్సరం మాదిరిగానే రూ. 2 కోట్లుగా ఉంది. అదనంగా, ఉత్సవాలు జరిగే ప్రాంగణం కోసం మరో రూ. 43 లక్షల పాలసీని కూడా తీసుకున్నట్లు న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ వెల్లడించింది.

# ఢిల్లీలో మంత్రి లోకేశ్...
## ఏపీ రోడ్ల అభివృద్ధిపై గడ్కరీకి కీలక ప్రతిపాదనలు

అమరావతి: విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు -మచిలీపట్నం నడుమ 6లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. లోకేశ్ నేడు ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడతూ... ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు -మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ - అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ - 65 కీలక పాత్ర పోషిస్తుందని, ఇప్పటికే మంజూరైన హైదరాబాద్- గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్ లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు "ఎన్ హెచ్ -16 వెంట విశాఖపట్నంలో 20 కి.మీ.లు, విజయవాడలో 14.7 కి.మీ.ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్ లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఏఐ, రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగింది. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ, డెవలప్ మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు - ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్ హెచ్ 544డి, కాకినాడ పోర్టు-ఎన్ హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాలి" అని గడ్కరీని కోరారు. బెంగుళూరు - చెన్నై (ఎన్ఇ-7) రహదారికి డైరక్టర్ కనెక్టవిటీ కోసం కుప్పం-హొసూరు - బెంగుళూరు నడుమ 56 కి.మీ.ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేశ్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్రం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తిచేశారు.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్... మద్దతిస్తారా?

అమరావతి: జాతీయ రాజకీయాల్లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించాలని ఆయన జగన్‌ను కోరారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీపై జగన్ పరోక్ష విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ ఫోన్ కాల్‌కు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలో, ఎన్డీఏ తమ అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన ఎన్నికను ఏకగ్రీవం చేసే ప్రయత్నాల్లో భాగంగా బీజేపీ నాయకత్వం వివిధ పార్టీల మద్దతు కూడగడుతోంది. ఈ క్రమంలోనే రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా జగన్‌తో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూటమిలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులతో కలిసి ఉన్న బీజేపీకి జగన్ మద్దతు ఇస్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్ తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి



సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు. భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించిందని వ్యాఖ్యానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశామని, అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరామని ఆయన గుర్తు చేశారు. తప్పులు చూపితే క్షమాపణ కూడా చెబుతానని చెప్పానన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను తప్పుపట్టవద్దని విజ్ఞప్తి చేశారు. దీనిని తప్పుపడితే బహుజనులకు వందేళ్ల వరకు న్యాయం జరగదని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలు కలిపితే రిజర్వేషన్లు 70 శాతానికి చేరుకుంటాయని అన్నారు. కానీ గత ప్రభుత్వం తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా చట్టం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన చట్టమే ఇప్పుడు అడ్డంకిగా మారిందని ఆరోపించారు

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా తేల్చాం. విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపాం.

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారింది.అందుకే చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపితే.. గవర్నర్ రాష్ట్రపతికి పంపారు.ఐదు నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశాం.బహుజనుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు? బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా?. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు.ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు?.నాగ్ పూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో బీసీలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించగలరా?. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయి. మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు.రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం మా బాధ్యత. సమస్య వచ్చినపుడు పోరాడేందుకు మీ నైతిక మద్దతు ఉండాలి.విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుంది. మీకు నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. మీరంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలి. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుంది. విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు.. వారి స్ఫూర్తిని రగిలించిందుకే.అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం.మీ ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది, రాహుల్ గాంధీది. దొంగ ఓట్లతో, కుట్రలు కుతంత్రాల ద్వారా కాంగ్రెస్ మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లు నమోదు చేసింది. అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు.దొంగ ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. దేశ నలుమూలలా ఓట్ల చోరీ జరుగుతోంది.బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారు. బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చూపారు. ఈ కుట్రను రాహుల్ గాంధీ బయటపెట్టారు. తప్పు చేసినవారిని వదిలేసి తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది.ఇది ఎంతవరకు న్యాయం. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు. త్వరలో నేను, డిప్యూటీ సీఎం ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతు ఇస్తాం. అక్కడే కాదు.. ఇక్కడ కూడా ఓట్ల చోరీ చేసే కుట్ర చేస్తున్నారు. అందరం కలిసికట్టుగా ఓట్ల చోరీకి పాల్పడేవారి భరతం పడదాం' అని వ్యాఖ్యానించారు.

# పిఏసిఎస్ చైర్మన్గా మాటూరి వెంకటరామయ్య ప్రమాణ స్వీకారం



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా.చింతలపూడి మండలం రాఘవాపురం పి ఎ సి ఎస్ చైర్మన్ గా మాటూరి వెంకటరామయ్య గారి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని చైర్మన్ తో అధికారికంగా సంతకం పెట్టించి తద్వారా సొసైటీ డైరెక్టర్స్ తో కూడా సంతకం పెట్టించి శుభాకాంక్షలు తెలియ పరచిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆ తరువాత ఏర్పాటు చేసిన సభ కార్యక్రమంలో పాల్గొని సొసైటీని భాద్యతగా ముందుకు నడిపించాలని, రైతులకు సకాలంలో రుణాలు ఇప్పించడం, ఎఫ్ డి లు ఎక్కువ మంది కట్టెల చూడాలి అలాగే సకాలంలో పంట పొలాలకు కావాల్సిన ఎరువులు అందించాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక కాబడిన పి ఎ సి ఎస్ చైర్మన్ లు, రైతులు, కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జస్ అడ్వాన్సుడ్ ఈస్తటిక్ బ్యూటీ పార్లర్ ప్రారంభించిన - డ్రా.. ఆవుల సుజిత



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేల్ పట్టణం ఆంజనేయ నగర్ లో కే.సుప్రజా నూతనంగా ఏర్పాటు చేసిన జస్ అడ్వాన్స్ బ్యూటీ పార్లర్ ను సోమవారం ఉదయం ప్రొద్దుటూరుకి చెందిన సాయి హరిణి బ్యూటీ పార్లర్ డా. ఆవుల సుజిత గారి చేతులమీదుగా ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో సిటీ మాన్ టైలర్ దుంపల శ్రీనివాసరెడ్డి, కంభం శ్రీనివాసులు రెడ్డి, శ్వేత, అమరావతి. తిరువెంగళాపురం ఉపసర్పంచి వెంకట కృష్ణారెడ్డి, శ్రీకృష్ణ విద్యా మందిరం కరస్పాండెంట్ దుంపల చంద్ర ఓబుల్ రెడ్డి, శనివారపు శ్రీకాంత్ రెడ్డి, మాచుపల్లె శ్రీనివాసులురెడ్డి, కంభం ప్రతాపరెడ్డి, రమణయ్య, గుబ్బ చిన్న వెంకటసుబ్బయ్య, వద్దిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని మందిరంలో ఉట్టికొట్టే కార్యక్రమం



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీకృష్ణ మందిరంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని సీఐ నాగభూషణ్, అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి ఆలయానికి సంబంధించిన ప్రముఖులు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ర్యాగింగ్ కు దూరంగా ఉండాలి నంద్యాల తాలూకా సిఐ శ్వరయ్య







నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్ ): ర్యాగింగ్ వ్యతిరేక వారాన్ని శాంతిరామ్ మెడికల్ కళాశాల లో ఆగష్టు 18 వ తేదీ సోమవారం శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతిరాముడు ఆధ్వర్యంలో స్ఫూర్తి దాయకంగ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల తాలూకా సిఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ ర్యాగింగ్ ఏ రూపంలోనైనా బాధితులపై తీవ్రమైన శారీరక మరియు మానసిక పరిణామాలను కలిగిస్తుంది. అందువల్ల, అందరు విద్యార్థులు రాగింగ్ భూతానికి దూరంగా ఉండాలని తెలిపారు. ఒక్కసారి ర్యాగింగ్ కేసులో ఇరుక్కుంటే విద్యార్థుల పేరు మీద కేసులు ఆన్ లైన్ నమోదు అయితే ఉద్యోగాలు రావని సూచించారు.ప్రిన్సిపల్ డాక్టర్ వసంత్ చావన్ మాట్లాడుతూ శాంతిరామ్ విద్యా సంస్థల్లో రాగింగ్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అలాగే కళాశాలలో ర్యాగింగ్ సంఘటన జరిగితే విద్యార్థులు ధైర్యంగా కాలేజీలో డిస్ప్లే చేసిన నెంబర్ లకు కాల్ చేయాలని, మీ నెంబరు సీక్రెట్ గా ఉంచి విచారణ జరుపుతామని అన్నారు.అనంతరం యాంటీ ర్యాగింగ్ వీక్ ముగింపు సందర్భంగా విద్యార్థుల తో కళాశాలలో ర్యాగింగ్ వద్దు అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, సర్జరీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ మరియు చీఫ్ వార్డెన్ డాక్టర్ శ్రీహరి డిప్యూటీ హాస్టల్ వార్డెన్లు,డా. అంజలి వర్గీస డా క్టర్ నవీన్ కుమార్ డాక్టర్ ఎస్ శ్రీదేవి- మైక్రోబయాలజీ ప్రొఫెసర్, సైకియాట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా సీందూజా, పాల్గొన్నారు..

# ఆంధ్ర సరిహద్దు వరకు ఉచిత బస్ అమలు చేయాలి



ఏలూరు, జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): తెలంగాణ వైపు వెళ్లే ప్రయాణికులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులోఆంధ్ర సరిహద్దు వరకు శ్రీ శక్తి పథకం కింద టికెట్ ఉచిత సౌకర్యం కల్పించాలని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ కోరారు. ఆంధ్రాలో శ్రీ శక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం తో తెలంగాణకు చెందిన కొన్ని బస్ సర్వీసులు రద్దు చేస్తున్నారని ఫలితంగా ఈ ప్రాంత ప్రయాణికులు ఆసుపత్రులకు వెళ్లే రోగులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇరు రాష్ట్రాల అధికారులు సమయంతో రద్దు చేసిన బస్సులు అన్నింటినీ పునరుద్ధరించాలని రోషన్ కుమార్ ఏలూరులో కలెక్టర్ కార్యాలయం లో జరిగిన జిల్లా సమీక్ష మండలి సమావేశంలో కోరారు. అందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు.

# చిల్ రోడ్ సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

## ఘనంగా జై గౌడ ఉద్యమ నాయకులు బహుజన నాయకులు



(శుభోదయం న్యూస్)బాపట్ల జిల్లా : బాపట్ల పట్టణం చిల్ రోడ్డులో జై గౌడ్ ఉద్యమం బాపట్ల జిల్లా కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ::- జై గౌడ్ ఉద్యమం నాయకులు, బహుజన నాయకులు,బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం జిల్లా కార్యాలయంలో జై గౌడ్ ఉద్యమ రాష్ట్ర అధికార ప్రతినిధి బడుగు బలహీన వర్గాల జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ హాజరయ్యారు రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలుగా జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాల నుంచి గౌడ కులస్తులు, యువత, వివిధ పార్టీల గౌడ ప్రముఖులు, జై గౌడ్ ఉద్యమం అన్ని విభాగాల నాయకులు కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలు నిరంతరంగా జరిగిన తరువాత అప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం నాయకులు వీరమల్లు కార్తీక్ గౌడ్ ఉప్పాల కృష్ణమూర్తి గౌడ్, మోర్ల సముద్రాలు గౌడ్, బహుజన సామాజిక పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు, బహుజన నాయకులు మన్యం నతానీలు, లీలా తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో యూరియా కొరత తీర్చాలని కేంద్రమంత్రి లోకేష్ ని కోరిన బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్





(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి జెపి నడ్డా తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సహచార పార్లమెంట్ సభ్యులతో కలిసి భేటీ అయిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోకసభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్. ఏపీలో యూరియా కొరత తీర్చాలని కేంద్రమంత్రిని లోకేష్ కోరారు..ఈనెల 21నాటికి ఆంధ్రప్రదేశ్ కు 29వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

# జోరు వానలోను ఆగని వ్యవసాయ పనులు



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో చౌడు భూముల్లో వరి నాట్లు వేయటానికి ఇదే అనువైన సమయం కావడంతో వరి నాట్లు వేయటానికి రైతులు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. చౌడు భూముల్లో ఇలా ముసురు పట్టి ఉన్న సమయంలో నాట్లు నాటితే బతికి పోతాయని దాంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అన్నదాతలు వరి నాట్లు వేస్తున్నారు,

# 19 బార్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రవికుమార్




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల జిల్లాలో 19 బార్ల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రవికుమార్ సోమవారం పేర్కొన్నారు. నంద్యాల(14), నందికొట్కూరు(1), ఆళ్లగడ్డ(1), డోన్ (1), ఆత్మకూరు(1),బేతంచర్ల(1) ఇక బారు ఏర్పాటు చేయనున్నారు. బార్లను వేలం పద్ధతిలా కాకుండా, లాటరీ డ్రా పద్ధతి ఆధారంగా కేటాయిస్తారు. ఈ విధానంలో అన్ని బార్లకు ?5 లక్షల ఏకరీతి ఫ్లాట్ అప్లికేషన్ ఫీజుతో పాటు ?10,000 ప్రాసెసింగ్ ఫీజును నిర్ణయించబడినది అని సూచించారు.ఆగష్టు 18వతేది నుండి 26వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు ఆన్లైన్/ ఆఫ్లైన్ ద్వారా నంద్యాల జిల్లా మధ్య నిషేదం మరియు అబ్కారి కార్యాలయము నందు దరఖాస్తులు సమర్పించాలని తెలియజేసారు.

# పురాతన ఆలయ నిర్మాణానికి విరాళం



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 18 (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని పురాతన సీతారాముల వారి ఆలయ నిర్మాణమునకు పలువురు సోమవారం ఆర్థిక విరాళం అందజేశారు.మండల కేంద్రానికి చెందిన వేరుశనగ వ్యాపార వేత్త బూత్ ఇన్చార్జి బిరాం సాబ్, దిల్షాద్ దంపతుల కుమారుడు షేక్ సుభహాన్ రూ.15116,ఈడిగ కోదండ కుమారుడు వెంకటనారాయణ దంపతులు రూ.10116లు అందజేశారు. ఈ మొత్తాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు షేక్ సుబహాన్ ను దృశ్యాలువతో సన్మానించారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పడుచూరి నగేష్, వేమయ్య కే.సి వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి సమావేశ మందిరంలో డిస్టిక్ రివ్యూ కమిటీ మీటింగ్



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు గోదావరి సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ (డిఆర్సి) మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని, మీటింగ్కు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ , రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధికి సాదర ఆహ్వానం పలికారు. వారిని ఆహ్వానించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో జిల్లాలోని పలు ముఖ్యమైన అభివృద్ధి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ పనులు, రోడ్లు భవనాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, పాఠశాలలు, వైద్య సదుపాయాలు, రైతులకు అందించాల్సిన సబ్సిడీలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై సమగ్ర సమీక్ష జరిగింది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ "జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా, పారదర్శకంగా అమలవ్వడానికి మనందరి కృషి ఉండాలని. ముఖ్యంగా పోలవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాలు, ఏజెన్సీ మండలాల్లో విద్య, వైద్యం, రవాణా సదుపాయాలను మరింతగా విస్తరించడం అవసరం. ప్రతి గ్రామానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలితాలు చేరేలా చూడడం మన అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. అలాగే గిరిజన విద్యార్థుల కోసం హాస్టళ్లు, ఐటీడీపీ ప్రాజెక్టులు, రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయాలని, రైతులకు ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ , మంత్రి కొలుసు పార్థసారధి కూడా అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని సూచించారు.

# శాస్త్రీయమైన సాంప్రదాయ వ్యవసాయ పండుగ తీజ్



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చింతలపూడి బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో చింతల పూడి మండలం, నామవరం గ్రామంలో బంజారాల తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారాలు జరుపుకునే తీజ్ పండుగ శాస్త్రీయమైన సాంప్రదాయ వ్యవసాయ పండుగ అని అన్నారు. వెదురు బుట్టల్లో నవధాన్యాలు ఆడ బిడ్డలతో వేయించి, వాటిలో ఏ విత్తనం మొలకలు బాగా వస్తాయో ఆ పంటలు వేసుకునే ప్రయోగాత్మక వ్యవసాయ పండుగ అని అన్నారు. ఈ పద్ధతిని కనిపెట్టిన బంజారా పూర్వీకులు తొలితరం గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్తలు అని అన్నారు. సంఘ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా ఆడబిడ్డలకు ప్రకృతి ప్రసాదించిన వరాల పండుగ తీజ్ అని, జీవితంలో వచ్చే కష్టాలను ఓర్చుకుంటూ, సహనంతో జీవించేలా, బాధల్లో ధైర్యంగా పోరాడాలనే బతుకు పాఠంను తీజ్ పండుగ నేర్పుతుందని అన్నారు.



ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంజారాలు ఈ తీజ్ పండుగను తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. పుట్టినిల్లు కీర్తిని మెట్టినిల్లు ప్రతిష్టను పెంచేలా చిన్నప్పటినుండి ఆడబిడ్డలకు నడవడికను నేర్పే పండుగ తీజ్ అని అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ చంద్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారాల తండాల్లో పాడిపంటలు మెండుగా ఉండాలని, సిరిసంపదలు నిండుగా ఉండాలని ఆడపిల్లలు కలలు కంటూ సాత్ భవానీల ఆశీస్సులు కోరుతూ చేసుకునే పండుగ తీజ్ అని అన్నారు. తీజ్ బుట్టలను ఆడపిల్లలు ఎత్తుకొని తీన్మార్ డప్పులతో, సాంస్కృతిక బంజారా నృత్యాలతో ఊరంతా ఊరేగించుకుంటూ గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. నవరాత్రులు తీజ్ దీక్ష చేసిన ఆడబిడ్డలకు బంజారా భజరంగీ బేరి కమిటీ నాయకులు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో భూక్యా వేణుగోపాల్, ధరావత్ రవి, మూడు సోని, పుష్ప, లక్ష్మి, గ్రామ ఆడబిడ్డలు, వారి తల్లిదండ్రులు, కమిటీ నాయకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాలుగొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా కొయ్యలగూడెం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గౌడ్ సంఘ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సర్దార్ సర్వాయి పాపన్న గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయంతి కేక్ కట్ చేసి పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిజమైన ప్రజా వీరుడు, సామాజిక న్యాయం కోసం, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అని తెలిపారు. ఆయన చూపిన మార్గం ఎల్లప్పుడూ యువతకు స్ఫూర్తిదాయకమని, సమాజంలో ఐక్యత, సమానత్వం, ధైర్యం అవసరమని పేర్కొన్నారు. గౌడ్ సమాజ అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, జనసేన నాయకులు కోన కుమార్ బాబు,గౌడ్ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలు భద్రతే మా లక్ష్యం డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్




వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ - విసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం సోమవారం వెంకటగిరి రాపూరు రహదారిపై డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు అనంతరం వాహనదారులతో మాట్లాడుతూ ప్రజలకు సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు.ప్రజల శ్రేయస్సు కొరకే పోలీసులు పనిచేస్తున్నారని కావున ప్రజలు పోలీస్ లకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా వాహనదారులు హెల్మెంట్,సీటబెల్ట్ కచ్చితంగా ధరించాలని కోరారు. ప్రతి రోజు తనిఖీలో భాగంగా వాహనదారులకు హెల్మెంట్, సీటబెల్ట్ ధరించడంపై అవగాహనా కల్పిస్తూ ఉన్నామని. చాలా మంది వాహన దారులు హెల్మెంట్, సీటబెల్ట్ దరిస్తూ వాహనాలు నడుపుతున్నడం చాలా సంతోషకారంగా ఉందని తెలియజేసారు. ఐతే కొంతమంది ర్యాష్ డ్రైవింగ్ , ఓవర్ స్పీడ్ , డ్రంక్ చేసి డ్రైవ్ లో పట్టుపడుతున్నారని అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తూ చలాన్ల మోత మొగిస్తున్నామని తెలియజేసారు. తనిఖీలో భాగంగా పోలీస్ లు ప్రతిరోజూ నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమం ద్వారా చాలామంది వాహన దారులు నిబంధనలు పాటిస్తున్నారని పోలీస్ లు ప్రజల రక్షణ కొరకు కొన్ని కఠినమైన చర్యలు తీసుకొంటుందని కావున ప్రజలు కూడా పోలీస్ లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటరమణ రవితేజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక భూములను కాపాడాలి హైకోర్టు లాయర్ టి. నారాయణ



నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు శుభోదయం న్యూస్ ( సైదాపురం ): సైదాపురం మండలంలోని ఊటుకూరు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 139 మరియు 140, 88 స్మశానం మరియు వాగు ఉన్న పోరంబోకు భూములను ఆక్రమించిన మీనాక్షి సుందరం మైనింగ్ వారు లీజు లేకున్నాప్పటికీ ఉన్నదంటూ బుకాయిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ధిక్కరిస్తూ ఓపెన్ కాస్టింగ్ మైనింగ్ చేస్తున్నది. ఊటుకూరు గ్రామంలోని మీనాక్షి సుందరం మైనింగ్ వారు గ్రామంలోని స్మశాన వాటికను మరియు హరిజన వాడ స్మశాన వాటికను మూడిటి కూడల్ని దారులను ఆక్రమించి వాటిదారులను మూసి వేయించి గిద్దలూరు కు చెరువుకు పోయే కాలవ వాగును ఆక్రమించి లీజు లేకున్నాప్పటికీ ఉన్నట్టు సృష్టించి చూపిస్తూ నకిలీ డాక్యుమెంట్లను భూమి స్కెచ్లను చూపిస్తూ దౌర్జన్యం చేస్తూ సర్వే రాళ్లను నలదిక్కులు చట్ట విరుద్ధంగా అక్రమంగా నాటారు.ఓపెన్ కాస్టింగ్ మైనింగ్ చేస్తూ 140 హైకోర్టు వారు ఇచ్చిన ఆదేశాల మేరకు %భూచీ(ా×ా)చీూ%-140/2022 తారీకున 14/09/2022 ఇచ్చిన కామన్ ఆర్డర్లకు వ్యతిరేకంగా ఓపెన్ కాస్ట్ మైనింగ్ చేస్తూ ఉన్నారు. గ్రామంలో చుట్టుపక్కల నివసించే ప్రజలు ఈ బ్లాస్టింగ్ కారణంగా భయభ్రాంతులకు గురవుతూ బిక్కుబిక్కు మంటూ నివసిస్తూ ఉన్నారు అని టి. నారాయణ హైకోర్టు లాయర్ సైదాపురం మండల తాసిల్దార్ కి మీనాక్షి సుందరం మైనింగ్ పై ఫిర్యాదు చేయడం జరిగింది.

# ఆదార్ నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోండి - యంపిడిఓ



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలంలోనిఎనిమిది సచివాలయాలలో ఐదు సంవత్సరాలనుండి15సంవత్సరాలు పైబడినవారికి ఈనెల19వ తేదీనుండి30వతేదీవరకు ప్రత్యేకంగాఆధార్ అప్డేట్ చేయుటకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారిసుబ్రహ్మణ్యం సోమవారంఒక ప్రకటనలోతెలిపాడు. 19న జక్కపల్లిగూడూరు, 20న నాగులవరం, 21 తాళ్లూరు, 22 బిట్రగుంట, 23 అల్లిమడుగు, 28 బోగోలు, 29 జువ్వలదిన్నె, 30 చెన్నారాయునిపాలెం, గ్రామాలలో ఈశిబిరాలునిర్వహించడం జరుగుతుందని, శిబిరాలవద్ద గ్రామపంచాయతీకార్యదర్శి, సచివాలయ సిబ్బంది అవసరమైనసహాయసహకారాలు అందిస్తారని, ఆయాగ్రామాలప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్త్రీశక్తి పథకానికి విశేష మహిళాదరణ



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: రాష్ట్రప్రభుత్వం స్త్రీశక్తిపేరుతో ఈనెల15వతేదీనుండి ప్రతిష్టాత్మకంగాప్రవేశపెట్టిన "మహిళలకుఉచితబస్సుప్రయాణం" కార్యక్ర,మానికివిశేషఆదరణదలభించి రోజువారిప్రయాణికుల సంఖ్య గణనీయంగాపెరిగింది. మహిళలు ఏదైనా గుర్తింపుకార్డుచూపించి రాష్ట్రంలోఎక్కడైనా ప్రయాణించేందుకు వెసులుబాటు కల్పించడంతో మహిళలుహర్షంవ్యక్తం చేస్తున్నారు. గతంలో కావలిఆర్టీసీ డిపోనుండి ప్రతిరోజు 70% మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా, ప్రస్తుతంఆసంఖ్య 98% నికి పెరిగిందని డిపోమేనేజర్ ఆదినారాయణ తెలిపాడు. ప్రస్తుతానికి ఉన్నబస్సులతోనే రాకపోకలుసాగిస్తున్నామని, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పించినందువలన ఆర్టీసీకిఎలాంటి ఇబ్బందులూలేవని, రియంబర్స్మెంట్ పేరుతో ప్రభుత్వమే ఆఖర్చు భరిస్తుందని ఆయనతెలిపాడు. ప్రయాణికుల రద్దీకి తగ్గట్లు ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసేందుకుకూడా త్వరలోప్రభుత్వంఏర్పాట్లు చేస్తుందన్నారు.

# నేటినుండి రైల్వేగేటు మూసివేత



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మేజరు పంచాయతీలోని 144వ రైల్వేలెవెల్ క్రాసింగ్ గేటును మంగళవారంనుండి 6రోజులు పాటు(19వతేదినుండి24వరకు) మూసివేస్తున్నట్లు మండలతాసిల్దార్ సానాశ్రీనివాసులురెడ్డిసోమవారం ఒకప్రకటనలోతెలిపారు. రైల్వేగేటుప్రాంతంలో మరమ్మత్తులకారణంగా గేటును మూసివేస్తున్నట్లు, వాహనాలతాత్కాలికరాకపోకలకై భారీమోటారువాహనాలను కొండబిట్రగుంట వద్దఉన్న 146వ లెవెల్ క్రాసింగ్ గేటువైపు, తేలికపాటివాహనాలను బోగోలుకుమ్మరవీధి వద్దఉన్న 143వ లెవెల్ క్రాసింగ్ గేటువైపు దారిమళ్లించినట్లు రైల్వేఅధికారులు తెలిపారన్నారు. వాహనాచోధకులు పైవిషయాలను గమనించాలనికోరారు.

# కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విషాదఛాయలు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలుమండలం కోవూరుపల్లి ప్రాథమికఆరోగ్య కేంద్రంపరిధిలోని విశ్వనాథరావుపేట హెల్త్ క్లినిక్ లో ఆరోగ్యసహాయకులుగా పనిచేస్తున్న నక్కరాంకుమార్ (54) విధులకు హాజరయ్యేక్రమంలో రైలులోప్రయాణంచేస్తూకొడవలూరు తలమంచిరైల్వేస్టేషన్ లమధ్య ప్రమాదవశాత్తురైలునుండిజారిపడి మృతిచెందాడు. విషయం తెలుసుకున్నకోవురుపల్లిప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం విషాదఛాయలు అలముకున్నాయి. సుధీర్ఘకాలంగా బోగోలుమండలంలోవైద్యసేవలు అందిస్తూ మంచిఉద్యోగిగాపేరు తెచ్చుకున్నఆయనఅకాలమృతి తమనుఎంతగానోబాధించిందని, ఆయనకుభార్య ఇద్దరుపిల్లలు ఉన్నారని, వారికుటుంబ సభ్యులకుభగవంతుడు మనోనిభరాన్ని ప్రసాదించాలని కోవూరుపల్లి వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ సంతాపంవ్యక్తంచేశాడు.

# అన్నదాత సుఖీభవకు నమోదు చేసుకోండి తొట్టంబేడు తాహసిల్దార్ భారతీ



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): అన్నదాత సుఖీభవ అందని రైతులు ఆయా పంచాయతీల్లోని సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని తొట్టంబేడు తాహసిల్దార్ భారతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెటిల్మెంట్ భూమి ఉండి అన్నదాత సుఖీభవ అందని రైతులు మాత్రమే నమోదు చేసుకునేందుకు అర్హులు అని అన్నారు. పట్టాదారు ఆధార్ నెంబర్ తో పాటు పట్టాదారు పాసుపుస్తకం కూడా తీసుకొని వెళ్లి సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ దగ్గరకు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ముందుగా సంబంధిత విఆర్ఓ ను సంప్రదించి పట్టాదారు పాసుబుక్ కి ఆధార్, ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని అన్నారు. పట్టాదారు మృతి చెంది ఉంటే వాళ్ల కుటుంబీకుల పేరున మార్చుకోవడానికి రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. తొట్టంబేడు మండలం మొత్తం మీద 963 మంది లబ్ధిదారులకు అన్నదాత సుఖీభవ అందలేదన్నారు. వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి సిపిఐ



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): మండలంలోని స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు రోడ్డ గోపి, శివకుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న సభ్యుల సంఖ్య పెరిగి ఇంకా ఇంటిలో మూడు కాపురాలు నివసించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మండలంలోని ఈదులగుంట, ఎల్.ఐ.సి కాలనీ, బీ.డీ కాలనీ ఉన్న ప్రజలు సొంత గృహాలు లేక అతి గృహాలు నివసిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఎల్.ఐ.సి కాలనీ కట్టమీద గత 30 సంవత్సరాలుగా ఇల్లు నిర్మించుకుని ఇంటి పట్టాల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇక నైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ పి. భారతీకి వినతిపత్రం అందజేశారు.

# కొత్త బార్ పాలసీ 2025-28 ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

- పారదర్శకత, సామాజిక సమానత్వం, ఆర్థిక స్థిరత్వమే లక్ష్యం
- మీడియా తో కమీషనర్ నిషాంత్ కుమార్





అమరావతి, ఆగస్టు 18:, : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త బార్ పాలసీ 2025%-%28ను ప్రకటించింది. బార్‌ల నిర్వహణలో పారదర్శకత, ఆర్థిక స్థిరత్వం, సామాజిక సమగ్రతను సాధించడమే ఈ విధానంలోని ప్రధాన ఉద్దేశమని ఆబ్కారీశాఖ కమిషనర్ నిశాంత్‌కుమార్ సోమవారం మంగళగిరిలోని కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు.

సామాజిక సమానత్వానికి ప్రాధాన్యం

ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎంఎస్. నెం. 275 (తేదీ 13.08.2025) ప్రకారం రాష్ట్రంలో మొత్తం 840 బార్లు అనుమతించబడ్డాయి. అదనంగా 10 శాతం బార్‌లు గీతకులాలకు కేటాయించబడతాయి. వీటికి లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ లభిస్తుంది. దీనిద్వారా సామాజిక సమానత్వం, సాధికారతను ప్రోత్సహించడమే లక్ష్యమని కమిషనర్ తెలిపారు.

డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా కేటాయింపు

అన్ని బార్ లైసెన్సులు పూర్తిగా పారదర్శకంగా డ్రా ఆఫ్ లాట్స్ విధానం ద్వారా కేటాయించబడతాయి. ప్రతి బార్‌కు కనీసం నాలుగు చెల్లుబాటు అయ్యే దరఖాస్తులు ఉండాలి. ఇలాచేయడం ద్వారా పోటీ పెరుగుతుందని, అడ్డదారుల దరఖాస్తులు తగ్గుతాయని నిషాంత్ కుమార్ వివరించారు. ఇటీవల ఏపీలో రిటైల్ షాప్‌ల కేటాయింపులో ఒక దుకాణానికి సగటున 26 దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణలో ఇటీవల బార్‌ల కేటాయింపులో ఒక్కో బార్‌కు 131 దరఖాస్తులు అందినట్టు ఆయన ఉదహరించారు.

లైసెన్స్ కాలపరిమితి, ఫీజు నిర్మాణం

కొత్త పాలసీ ప్రకారం బార్ లైసెన్స్ గడువు మూడు సంవత్సరాలపాటు ఉంటుంది. ఇది 01.09.2025 నుండి 31.08.2028 వరకు అమలులో ఉంటుంది. లైసెన్స్ ఫీజు చెల్లింపులను సరళతరం చేశారు. 50,000 లోపు జనాభా గల పట్టణాల్లో రూ.35 లక్షలు, 50,001 నుండి 5 లక్షల మధ్య జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.55 లక్షలు, 5 లక్షలకు పైబడిన నగరాల్లో రూ.75 లక్షలు ఫీజు ఉండనుంది. అన్ని విభాగాల్లో ప్రతి ఏడాది పది శాతం రుసుము వృద్ధి వర్తిస్తుంది.

సౌకర్యాలు, ప్రత్యేక పరిమితులు

లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాలలో చెల్లించవచ్చు. ఒక వాయిదా మొత్తానికి సమానంగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలి. బార్‌లను నగర పాలక సంస్థల పరిధిలో, పర్యాటక కేంద్రాల్లో (ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలను మినహాయించి), భవిష్యత్తులో పరిశ్రమల కారిడార్లు, మెట్రోపాలిటన్ అభివృద్ధి ప్రాంతాలు, ఎస్ఈజెడ్‌లలో అనుమతిస్తారు. తిరుపతిలో అలిపిరి వైపు వెళ్లే ముఖ్య మార్గాలలో బార్‌లకు నిషేధం విధించారు.

సుస్థిరత వైపు అడుగు

రిటైల్ షాప్ లైసెన్స్ రుసుముల కంటే తక్కువ స్థాయిలో కొత్త బార్ ఫీజులు నిర్ణయించడం ద్వారా రమారమి మూడేళ్లపాటు స్థిరమైన ఆదాయ విధానానికి మార్గం సుగమం అవుతుందని కమిషనర్ నిశాంత్‌కుమార్ అన్నారు. గతంలో కొన్నింటి లైసెన్స్‌లు పునరావృత వేలంపాట్ల తర్వాత కూడా, ఖాళీగా మిగిలిపోయాయని, కొత్త పాలసీ ఆ సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రెస్ మీట్ ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త బార్ పాలసీ 2025%-%28 సామాజిక సమగ్రత, పారదర్శకత, స్థిరత్వం వైపు ఒక కీలకమైన ముందడుగు అని, ఇది కొత్త వ్యాపారవేత్తలకు, ప్రస్తుత లైసెన్స్ దారులకు సమాన అవకాశాలు కల్పిస్తుందని వివరించారు. ఈ విధానంలో రెస్టారెంట్ ప్రారంభానికి ఒక నెల రోజుల వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎన్ ఫోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తపోవనం వెళ్లే దారిలో బ్రిడ్జిని నిర్మించి తీరాలి

**- సిపిఎం నగర కమిటీ డిమాండ్**

**- సిపిఎం ఆధ్వర్యంలో రిలే దీక్షలు**



అనంతపురం,ఆగష్టు, 18, : తపోవనం వెళ్లే దారిలో ఉన్న రిషిత పబ్లిక్ స్కూల్ దగ్గర బ్రిడ్జిని నిర్మించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది . సోమవారం బ్రిడ్జి దగ్గర నిరాహార దీక్షల ప్రారంభ సందర్భంగా రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఓ .నల్లప్ప మాట్లాడుతూ నగరాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని ప్రకటనలు చేస్తున్న పాలకులు రెండు కోట్ల రూపాయల లోపల ఖర్చు అయ్యే ఈ బ్రిడ్జిని ఎందుకు నిర్మించలేదని విమర్శించారు. తిక్క రంగయ్య స్వామి గుడి నుండి తపోవనం పోవు దారి పూర్తిగా గుంతల మయంగా ఏర్పడింది అని ఇక్కడ ప్రయాణం చేయాలంటే నడుము నొప్పులు, మెడ నొప్పులు ఖచ్చితంగా వాహనదారులకు రావాల్సిందేనని విమర్శించారు. మేము అధికారంలోకి వస్తే పల్లెలకు పోవు రోడ్లు వేస్తామని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత ఆ మాటలు మరిచిపోయి ఆదాయాల కోసం అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించాడు. నడిమి వంక సైడ్ వాల్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇక్కడ నివసిస్తున్న కాలనీ లోని ప్రజలు వర్షాకాలం అంతా భయభ్రాంతులకు గురి అవుతున్నారని తెలిపారు. చిన్నపాటి వర్షం వచ్చిన రాత్రి పగలు జాగారం చేస్తున్నారని ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని తెలిపారు. లేకపోతే సిపిఎం పార్టీ మిగిలిన పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఈ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈరోజు జరిగిన రిలే నిరాహార దీక్షలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం తదితర పార్టీల మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నాగరాజు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ జయ చంద్ర నాయుడు ,వైఎస్ఆర్సిపి నాయకులు రామచంద్ర ,రంగంపేట గోపాల్ రెడ్డి, నిమ్మల నాగరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర, తపోవనం రాజు, కాంట్రాక్టర్ రామ్మోహన్, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి నగర కమిటీ సభ్యులు వెంకటనారాయణ, ప్రకాష్, ఇర్ఫాన్, మసూద్, వలీ, రాజు, జీవ, గఫూర్ ,లక్ష్మీనారాయణ, లక్ష్మీ నరసమ్మ, ఆదినారాయణ, మహేష్, గ్యాస్ రమణ, ఆటో రామాంజనేయులు, నాగేంద్ర, వరలక్ష్మి, సునీత, భాష, వెంకటేష్, ముసలప్ప, రాముడు, వీరన్న, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటమ్ వ్యాలీ, ఏఐ వర్సిటీ.. ఏపీకి కేంద్రం అండగా నిలవాలి

: అశ్వన వైష్ణవ్ కు నారా లోకేశ్ విజ్ఞప్తి

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఢిల్లీలో భేటీ అయిన మంత్రి నారా లోకేశ్

ఏపీకి సెమీకండక్టర్ యూనిట్ మంజూరుపై కేంద్రానికి కృతజ్ఞతలు

క్వాంటమ్ వ్యాలీ, రతన్ టాటా హబ్‌కు రూ. 1300 కోట్ల సాయం కోరిన లోకేశ్

ఏఐ వర్సిటీ, డీప్ టెక్ అకాడమీ ఏర్పాటుకు సహకరించాలని వినతి

విశాఖలో సబ్ మెరైన్ కేబుల్ పనులు వేగవంతం చేయాలని అభ్యర్థన

ఏపీలో సంస్కరణల అమలుకు కేంద్రమంత్రి సానుకూల స్పందన





అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, ఆవిష్కరణల రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ తయారీ యూనిట్‌ను మంజూరు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన లోకేశ్, భవిష్యత్ ప్రణాళికలకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఏపీ టెక్నాలజీ ప్రగతికి సంబంధించిన భారీ ప్రతిపాదనలను కేంద్రమంత్రి ముందు ఉంచారు.

భారీ ప్రాజెక్టులకు నిధులు, జాతీయ గుర్తింపు

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పలు ప్రాజెక్టులకు జాతీయస్థాయి గుర్తింపుతో పాటు ఆర్థిక చేయూతను అందించాలని మంత్రి లోకేశ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న 'క్వాంటమ్ వ్యాలీ పార్కు'ను దేశంలోనే మొట్టమొదటి జాతీయస్థాయి క్వాంటమ్ క్లస్టర్‌గా అధికారికంగా గుర్తించాలని కోరారు. ఈ ప్రాజెక్టు కోసం రూ. 1000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని అభ్యర్థించారు. అదేవిధంగా, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా ప్రకటించి, రూ. 300 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. ఈ హబ్‌ను కేంద్ర ప్రభుత్వ 'ఇన్నోవేషన్ అండ్ డిజిటల్ హెల్త్ మిషన్'లో చేర్చాలని సూచించారు. 2026లో అమరావతిలో 'గ్లోబల్ క్వాంటమ్ సమ్మిట్', 'ఇండియా ఇన్నోవేషన్ వీక్' నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

విధానపరమైన సంస్కరణలు.. ఐటీ విస్తరణే లక్ష్యం

రాష్ట్రంలో ఐటీ పెట్టుబడులను ఆకర్షించి, యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా విధానపరమైన సంస్కరణలు చేపట్టాలని లోకేశ్ కోరారు. ముఖ్యంగా టైర్-3 నగరాలు, గ్రామీణ ప్రాంతాలకు ఐటీ పరిశ్రమను విస్తరించేందుకు ఆదాయపు పన్ను మినహాయింపులు ఇవ్వాలన్నారు. ఇందుకోసం 'పర్మినెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్' నిబంధనలను తక్షణమే సవరించాలని సూచించారు. విదేశీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు మన దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు, ప్రపంచ పోటీతత్వాన్ని పెంచేందుకు ఈ మార్పులు అవసరమని వివరించారు. రాష్ట్రంలో మేధో సంపత్తిని కాపాడుతూ, ఏఐ శిక్షణ, టెక్ట్స్ అండ్ డేటా మైనింగ్ (%ఱణవీ%) వంటి ఆధునిక సాంకేతికతలను ప్రోత్సహించేందుకు కాపీరైట్ చట్టంలోని సెక్షన్-52కు సవరణలు చేయాలని కోరారు.


విద్య, మౌలిక వసతుల అభివృద్ధికి చేయూత


రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు కేంద్రం సహకరించాలని లోకేశ్ అన్నారు. గ్లోబల్ డేటా సెంటర్ల పెట్టుబడులను ఆకర్షించేందుకు విశాఖపట్నంలో సముద్రగర్భ కేబుల్ ల్యాండింగ్ పనులను వేగవంతం చేయాలని కోరారు. జాతీయ విద్యా విధానం-2020 కింద రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు, పాఠశాల స్థాయిలోనే స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్) పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడానికి కేంద్రం మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఐఐటీ, ఐఐఎస్సీల సహకారంతో అమరావతిలో 'నేషనల్ క్వాంటమ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్', 'డీప్ టెక్ స్కిల్ అకాడమీ' ఏర్పాటు చేసే ఆలోచన ఉందని తెలిపారు.

రాష్ట్ర ప్రగతిపై ప్రజెంటేషన్.. కేంద్రం సానుకూలత

ఈ సమావేశంలో మంత్రి లోకేశ్, రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న ప్రతిష్ఠాత్మక ఇన్నోవేషన్ ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్రమంత్రికి వివరించారు. డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, పీజీఆర్ఎస్, అన్నదాత సుఖీభవ, డ్రోన్ మార్ట్ వంటి ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుల పనితీరును తెలియజేశారు. క్వాంటమ్ వ్యాలీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను 'వికసిత్ భారత్-2047'లో భాగంగా బ్రాండింగ్ చేసి, జాతీయ ఆవిష్కరణల్లో ఏపీని ముందంజలో ఉంచేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. మంత్రి లోకేశ్ సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, టెక్ ఇంక్యుబేషన్, క్వాంటమ్, బయోటెక్ వంటి రంగాల్లో ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడానికి అవసరమైన సంస్కరణలను ఏపీలో అమలు చేసేందుకు కేంద్రం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రపంచఛాయాచిత్ర దినోత్సవం నేడే!





ములుగు జిల్లా ప్రతినిధి మూర్తి (శుభోదయం న్యూస్): ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం ఆగస్టు 19న ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నది. మొదటిసారిగా ఫోటోగ్రఫీ 1820లో హిలియోగ్రఫీ ప్రక్రియ ద్వారా సృష్టింపబడినది దీనిని ఫ్రాన్స్ కు చెందిన జోసెఫ్ నిస్ఫోర్ నిప్సె అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు. హిలియో గ్రాఫ్ లో ఒక గాజు లేదా లోహపు పలకపై సున్నితమైన తా రుపూత పూయబడటంతో పలక కాంతికి గురైనప్పుడు, పలకను రసాయన ద్రా వకములో కడిగిన తరువాత తారు గట్టిపడుతుంది. 1826 మధ్యకాలంలో ఫ్యూటర్ ప్లేట్, జూడియా యొక్క తారు బిటు మెన్ , లావెండర్ ఆయిల్, తెల్ల పెట్రోలియం మిశ్రమాన్ని వాస్ గా ఉపయోగించి మొదటి ఛాయాచిత్రమును రూపొందించాడు. ఇంటి వెనక ఉన్న పెరటిలో ఛాయాచిత్రాన్ని ఎనిమిది గంటలపాటు సిల్వర్ అణువులు ఉన్న ప్లేటుపై బంధించాడు ఎక్కువ రోజులు నిలుపుదల కాలేదు. ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన

# ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి

## అర్హులమైన ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరం



కొనిజర్ల,ఆగస్టు18, రిపోర్టర్ నవీన్ (శుభోదయం న్యూస్): . స్థానిక మండల కేంద్రంలోని రామ నరసయ్య నగర్ గ్రామానికి చెందిన తడికిమల్ల నాగేశ్వరరావు లక్ష్మి కుటుంబం గత 25 సంవత్సరాల నుంచి ఇదే గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకానికి మేము అర్హులమైనప్పటికీ ఇల్లును నిర్మించుకునే ఆర్థిక స్తోమత ఉన్న మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు మా యొక్క సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గారికి మరియు మా స్థానిక వైరా ఎమ్మెల్యే గార్లను కోరుకుంటున్నాను ఇందిరమ్మ ఇల్లు మొదటి సర్వేలోని మా పేరు ఉందని స్థానిక ఎండిఓ గారు సర్వే చేశారని అన్నారు అయినప్పటికీ మొదటి ప్రాధాన్యత మాకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు పుట్టుకతోనే వికలాంగులమైన ఆత్మ ధైర్యంతో బతుకుతూ అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఎదుర్కొంటూ జీవిస్తున్నామని తెలియజేశారు గత 25 సంవత్సరాలుగా రేకుల షెడ్డులాగా నిర్మించుకొని ఇద్దరు చిన్నపిల్లలతో ఇదే ఇంట్లో ఉంటున్నామని కలెక్టర్ వైరా ఎమ్మెల్యే మా యొక్క సమస్యను పరిష్కరించాలని అర్హులమైన మాకు ఇందిరమ్మ ఇళ్లను పథకానికి అందజేయాలని కోరారు మా గ్రామంలో దాదాపు 20 కుటుంబాల వరకు ఇలా రేకుల షెడ్యూలు నిర్మించుకొని జీవిస్తున్నారని అన్నారు అర్హులను గుర్తించి ఈ పథకాన్ని అందజేయాలని వారు కోరారు.

# జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్



రేగొండ, మండల్ రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం రేగొండ జర్నలిస్టులకు అండగా నిలిచేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాత్రమేనని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకుడు ఎర్రం సతీష్ కుమార్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైన జర్నలిస్టుల కు అక్రిడిటేషన్, అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. యూనియన్ సభ్యత్వనమోదును పూర్తి చేసుకొని త్వరలోనే జిల్లా మహా సభలు నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాన్ని అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నాయకులు గుజ్జ సారేశ్వర్ రావు, చెరుకు సుధాకర్, ములకల లక్ష్మారెడ్డి, అకుతోట ప్రవీణ్ కుమార్, నాయకులు నామాల రమేష్, పట్టెం కోటిలింగం, అంబాల రవీందర్, బండి కమలాకర్,రహీం పాషా, నామాల రమేష్, సుంకరి శ్రీధర్, మంతెన సురేష్, గన్ రెడ్డి కరుణాకర్, మంతెన మధుకర్, బందారి రాజు, మ్యాదరబోయిన బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న

## 375వ జయంతి గౌడ్ ఆశయాలను కొనసాగించాలి మోడెం ఉమేష్ గౌడ్



రేగొండ, మండల రిపోర్టర్ – మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ సర్వార్ సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని రేణుక ఏల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మోడె%శీ% ఉమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పాపన్న గౌడ్ జయంతి వేడుకలు రేగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ దొరల గడీలను బద్దలు కొట్టి పెత్తందార్లను పరుగులెత్తించిన ధీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు.మొఘల్ రాజుల గుండెల్లో నిద్రించి సంఘటిత శక్తితో గోల్కొండ కోటను జయించి కూల వృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ భావితరాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘ%శీ% అధ్యక్షుడు మాడగాని శంకర్ గౌడ్, గండి శంకర్ గౌడ్, పోడేటి సుదర్శన్ గౌడ్, తడక మల్లేష్, మోతపోతుల సంతోష్ గౌడ్, కత్తి శంకర్ గౌడ్, మాడగాని సారయ్య గౌడ్,గండి తిరుపతి గౌడ్, గండి వెంకన్న, మాడగాని సురేష్, మాడగాని నరేష్, బండి రమేష్, గుండబోయిన రాజు, బాబు, శంకర్,మాడగాని సదయ్య, సమ్మయ్య, భైరగని సాంబయ్య, తలపెళ్ళి రాజిరు...గౌడ సంఘ%శీ% సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పలు దొంగతనాలకు పాల్పడిన యువకుడుని అరెస్టు చేసిన ఎస్ఐ సందీప్ కుమార్



నిందితుని నుంచి రెండు బైకులు, నగదు, కాపర్ వైర్ స్వాధీనంరేగొండ మండల రిపోర్టర్ – మంతెన సురేష్,( శుభోదయం న్యూస్): రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాగిర్తిపేట క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై ఎన్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా బైక్ పై వెళుతున్న యువకుడిని అదుపులోకి తీసుకొని విచారించగా పలు దొంగతనాలకు పాల్పడిన ఆసక్తికర సంఘటనలు



వెలుగులోకి వచ్చాయి. ఎస్సై సందీప్ కుమార్ కథనం ప్రకారం తొర్రూరు మండలం కాంటయపాలెం గ్రామానికి చెందిన చర్లపల్లి శివ (20) అను యువకుడు అనుమానస్పదంగా బైకుపై వెళుతుండగా అదుపులోకి తీసుకొని విచారించగా నగదు రు .75000, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు కిలోల కాపర్ వైర్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అదుపులోకి తీసుకున్న చర్లపల్లి శివ ప్రస్తుతం గణపురం మండలం కర్కపల్లి గ్రామంలో నివాసం ఉంటూ అనేక దొంగతనాలకు పాలు పడుతుండేవాడని,ఇటీవల చర్లపల్లి శివ దొంగిలించిన బైక్ నంబర్ ఏపీ 20 ఏజి 0250 తో వెళ్తుండగా అదుపులోకి తీసుకొని విచారించగా ఒప్పుకున్నారన్నారు. నిందితుడు శివ తన భార్య తమ్ముడు శివరాత్రి లింగ బాబుతో కలిసి ఇటీవల అనేక దొంగతనాలకు పాల్పడ్డాడు. విద్యుత్ మోటార్ వైండింగ్లో అనుభవం ఉన్న శివ రేగొండ, నెల్లికుదురు, లింగాల, దమ్మన్నపేట తదితర గ్రామాల ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్లను, మోటారు దొంగతనాలకు పాల్పడు, మోటార్ బైకులు దొంగిలించిన సంఘటనలు ఉన్నాయన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా పలు దొంగతనాలకు పాల్పడ్డట్టు పేర్కొన్నారని, బాగార్తిపేట అటవీ ప్రాంతంలో ఐదు కిలోల కాపరు దాచిపెట్టి ఉండగా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితుడు శివ నుంచి ఐదు కిలోల కాపర్ వైర్, రూ. 75000 నగదు, రెండు మోటర్ బైక్లు(ఏపీ 20 ఏజీ 0250, ఏపీ 36 పి7951) అను నంబరు గల మోటార్ బైక్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. వాహనాల తరలింపుల్లో ఎస్సై సందీప్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది ప్రవీణ్ తదితరులున్నారు.

# ప్రజలను మోసం చేస్తూ పబ్బం కడుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) ఆగస్టు 18: రాజీవ్ యువ వికాసం పేరుతో తెలంగాణ నిరుపేద లక్షలాదిమంది యువకులను మోసం చేసి కొన్ని నెలలుగా ఆశ పెడుతూ ఉసురుమనిపిస్తున్నారు తప్ప ఇప్పటివరకు ఏ ఒక నిరుపేద యువకునికి రాజీవ్ వికాసం రుణం ఇవ్వలేదు ,మరో మోసం మహాలక్ష్మి పథకం పేరు చెప్పి తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులను కూడా మోసం చేసి ఓట్లు వేయించుకొని ప్రభుత్వం ఏర్పరచుకున్నారు ప్రభుత్వం ఏర్పడగానే ప్రతి మహిళకు నెలకు ?2,500 చొప్పున ఇస్తానని చెప్పి మోసం చేశారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ పబ్బం కడుక్కోవడం తప్ప పేద ప్రజలకు చేసేదేమీ లేదు అని రుజువైపోయింది,ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలుపుకొని ఎడల రాబోయే ఎన్నికలలో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని భారతీయ జనతా పార్టీ హెచ్చరిస్తోంది పేద ప్రజల పక్షాన నిలబడి వారికి రావలసిన సంక్షేమ పథకాలు అందే వరకు ఉద్యమాలు చేస్తామని భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ హెచ్చరించారు.

# సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబును గృహనిర్బంధం చేసిన కాగజ్ నగర్ పోలీసులు



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్) ఆగస్టు 18 : కాగజ్ నగర్ శాంతియుత నిరసనకు కూడా అవకాశం లేకుండా అక్రమ అరెస్టులు చేయడం దారుణం – సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈ రోజు కాగజ్నగర్ అటవీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబును గృహనిర్బంధం చేసిన కాగజ్ నగర్ పోలీసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడికక్కడ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పోడు రైతులను అరెస్టు చేసి వందలాది కిలోమీటర్ల దూరంలో వారిని వేరువేరు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని ఆరోపించారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని,శాంతియుత నిరసనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోడు రైతులతో కలిసి ఫారెస్ట్ అధికారులపై ఉద్యమాన్ని తారా స్థాయికి తీసుకెళ్తామని, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు, ఫారెస్టు అధికారులు కూడ బలుక్కుని పోడు భూములు గుంజుకోవాలని చూస్తున్నారని వారి ఆటలు సాగవని అన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పలు మంత్రులతో కలిసి పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): తెలంగాణ గౌరవాన్ని గగనాన్నంటించిన, సామాజిక సమానత్వానికి కరగూటిగా నిలిచిన ప్రజా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ముఖ్య వేడుకలు హైదరాబాదులో నిర్వహించబడ్డాయి, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పలు శాఖల మంత్రులు, సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు. శ్రీ ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ కూడా ప్రత్యేకంగా హాజరై, పాపన్న ఆత్మగౌరవం, ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన అంకితభావం గురించి ప్రస్తావించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల సాధనకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బీజేపీ పై పోరాడుదాం. మతం సాకుతో బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటోంది. 56 ఏళ్లుగా లేని మతం సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోంది!? బీసీ రిజర్వేషన్లకు మతం సమస్య కాదు బీజేపీ మనస్తత్వం సమస్య మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ లో లేని రిజర్వేషన్లలో మత సమస్య తెలంగాణలో మాత్రమే బీజేపీకి ఎందుకు కనిపిస్తోంది. చట్టంలోనే లేని మత రిజర్వేషన్ బీజేపీ తత్వంలో ఎందుకు ఉందో బహుజనులు ఆలోచన చేయాలి. రాహుల్ గాంధీ మాటే శిలా శాసనంగా మేం కుల గణన చేశాం. 42 శాతం రిజర్వేషన్లకు చట్టం చేశాం. రిజర్వేషన్ల సాధన పోరాటంలో బీసీలంతా కాంగ్రెస్ కు అండగా ఉండాలి.



# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



పాపన్నపేట, ఆగస్టు 18 శుభోదయం న్యూస్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం నార్సింగి గ్రామం లోని ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహన్ని మండల గౌడ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి సమాజానికి ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. విగ్రహ దాత పిరంగి లావణ్య నారాయణ గౌడ్ ను శాలువాతో సంఘం సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.

# టేక్మాల్ లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



మెదక్ ఆగస్టు 18 శుభోదయం న్యూస్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన సమితి టేక్మాల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి టేక్మాల్ లో నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అలర్పించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ కళ్ళు గీత పారిశ్రామిక అధ్యక్షులు మనోహర్ గౌడ్, ఉపాధ్యక్షులు శివ గౌడ్, రాజు గౌడ్,తుక్కారం గౌడ్, మరియు గౌడ యువ నాయకులు సాయి గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ ఆయా పార్టీల నాయకులు పాపయ్య,రాజేష్ ,భాస్కర్, మజర్, రవి, సిద్దయ్య,, సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలుగా మారిన రోడ్డు ప్రయాణికులకు తప్పని తిప్పలు



పాపన్నపేట ఆగస్టు 18 శుభోదయం న్యూస్: మెదక్ బోడుమెట్పల్లి ప్రధాన రహదారిపై కొత్తపల్లి దగ్గర బ్రిడ్జి కొత్తగా నిర్మించడం జరిగింది అది నిర్మించి దాదాపు నాలుగు సంవత్సరాలు కావలుస్తున్న బ్రిడ్జికి ఇరువైపులా తారు రోడ్డు వేయకపోవడంతో దారి మొత్తం గుంతల మయంగా మారింది అది వర్షాకాలంలో అయితే వాహనదారులకు నరకాన్ని చూపిస్తుంది చాలామంది రాత్రి వేళలో గుంతలలో పడి గాయాలపాలు అవుతున్నారు ఎన్నిసార్లు ప్రభుత్వానికి అధికారులకు విన్నవించిన ఎవరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం ఇప్పటికైనా మీడియా ద్వారా స్థానిక ప్రజల అవస్థలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నాం కనీసం స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడుతారా లేదా రోడ్లు భవనాల శాఖ వారు చేస్తారా ఏదో ఒక నిర్ణయం తీసుకొని బ్రిడ్జికి ఇరువైపులా తారు రోడ్డు వేసి ప్రజల వెతలు తీర్చాల్సిందిగా మనవి.

# రామాయంపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 18:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 18.1650వ సంవత్సరాల క్రితం తెలంగాణలోని జంగన్ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కిల్షాపూర్ గ్రామానికి చెందిన సర్వమ్మ ధర్మన్నగౌడ్ పుణ్య దంపతులకు జన్మించిన ఆయన మొగల్ సామ్రాజ్యం దక్షిణ భారతదేశంలో తన ప్రయోజనాలను విస్తరించిన కాలంలో ముస్లింల పాలకుడు అయినటువంటి ఔరంగా జేబు,హిందువు ప్రజల మధ్య ఉద్రేకతలు పెరుగుతున్నటువంటి క్రమంలో అతను కళ్ళు మండవలో ఉన్నప్పుడు ఒక మొగల్ సైనికుడు ఎగతాళి చేస్తున్నాడని తన కోపానికి అదుపు చేసుకోలేక పదునైన ఖడ్గంతో ఆ సైనికుడి మెడను నరికేసిన చరిత్రగల వీరుడు సర్దార్ పాపన్నగౌడ్ అని తెలిపారు.అప్పటి నుండి మొగల్ సామ్రాజ్యాన్ని అంత మోదిచ్చి అక్కడ ప్రారంభమైన అతని గేరిలా యుద్ధం గోల్కొండ కోటకు చక్రవర్తి అయ్యేంతవరకు కొనసాగిందని యాపత్ ప్రపంచానికి ఒక బహుజన బిడ్డగా పేరు ప్రఖ్యాతులు పొందిన చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కు దక్కిందని పేర్కొన్నారు.పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు.దొరలు,పెత్తందార్ల ఆదిపత్యానికి,అణచివేతకు ఎదురొడ్డి పోరాడి,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం పరితపించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రామాయపేట పట్టణ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 18:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నాడు ఆలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.రామాయంపేట పద్మశాలి సంఘం నేతృత్వంలో వార్షికోత్సవ ఉత్సవాలు చేపట్టారు.మొదట గణపతి హెూమం రుద్రాభిషేకంతో ప్రారంభమై శివపార్వతుల కళ్యాణం,శని భగవానుడి విగ్రహ ప్రతిష్ట,హెూమ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నవితరణ కార్యక్రమంతో ముగించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మద్దెల రమేష్ రాష్ట్ర నాయకులు మద్దెల సత్యం,బల్ల యాదగిరి బల్లరాజయ్య,గోపి రామచంద్రం,మోహన్,సామల రవి రాము బల్ల సుధాకర్ నరేందర్,ధర్మపురి కుమార్ లతో పాటు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జబ్బర్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి

## భూకబ్జాలకు పాల్పడుతున్నాడంటూ బాధితుడు గన్నేపల్లి కోటేశ్వర్



ఖిల్లా వరంగల్ మండలం వసంతపూర్ శివారు సర్వే నెంబర్ 109, 110 లో 5 ఎకరాల భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ ధర్మారం కు చెందిన బాయకాని రంజిత్, బొల్లం ప్రతాప్ లకి డబుల్ రిజిస్ట్రేషన్ గన్నేపల్లి కోటేశ్వర్ కి పట్టా పుస్తకం ఉండగానే ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి జబ్బర్. గతంలో గన్నేపల్లి కోటేశ్వర్ తో కలిసి వ్యాపారం చేసిన జబ్బర్, తనకి తెలియకుండా మోసపూరితంగా ఒకే భూమిని పలువురికి రిజిస్ట్రేషన్ చేశాడని ఆరోపణ నిన్న మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో బైకని రంజిత్ అనే వ్యక్తి పంట చేను ఖరాబ్ చేసినాడు ఆరు సంవత్సరాల నుండి వ్యాపారి జబ్బర్, గన్నేపల్లి కోటేశ్వర్ ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన. కోటేశ్వర్ భూమిని పలువురికి మోసపూరిత రిజిస్ట్రేషన్లు చేసిన జబ్బర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కిల వరంగల్ మండల్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు న్యాయం చేయాలని వేడుకోవడం జరిగింది.

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!


# హెచ్.ఎ.డబ్ల్యూ యూనియన్ అధ్యక్షుడు వేంకటాద్రి ని సన్మానించిన యూనియన్ నాయకులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), ఆగస్టు 18: బాలానగర్ హెచ్. ఎ.ల్ కార్మికులకు సంబందించిన ఇన్సెంటివ్ మీటింగ్ కు అల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ హైదరాబాద్ డివిజన్ కన్వీనర్ కే. వేంకటాద్రి బెంగళూరు కార్పొరేట్ ఆఫీస్ లో జరిగిన సమావేశం లో పాల్గొని గత 12 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న మంత్లీ ఇన్సెంటివ్, క్యూ పి పి, అన్యువల్ ఇన్సెంటివ్ తదితర అంశాల పై యాజమాన్యం తో కులాంకుశంగా చర్చించి కార్మికులకు అనుకూలంగా యాజమాన్యాన్ని ఒప్పించి కార్మికులకు మేలు చేసినందుకు ఈ రొజు బాలానగర్ హెచ్ఎల్ పరిశ్రమలో ఉన్న యూనియన్ ఆఫీస్ లో జరిగిన సమావేశం లో వారికి శాలువాతో సన్మానించి పూల మాల వేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ గణేష్, కర్కనాగరాజు, అన్వార్, వైస్‌ప్రెసిడెంట్స్ కూతడి కృష్ణా, ప్రభాకర్ రెడ్డి,అశోక్, అనిల్ రెడ్డి,నాగరాజు, డిప్యూటీ ప్రధానకార్యదర్శి రాంచందర్, బాబీ, జోగారావు, పురుషోత్తం, శ్రీధర్, వెంకటపతి, పోలేపల్లి శ్రీకాంత్, భాగ్య, మంజుల, నీలవేణి, భారతి,ప్రవీణ్,అబ్దుస్ షుకూర్, సత్యనారాయణ,వెంకటేష్, నాగార్జున, శ్రీధర్, చక్రవర్తి, నవీన్, ముజీబ్, శ్రీనివాస్, రామారావు, సింహాచలం,రవి, సుధీర్,యశ్వంత్,సురేష్, రమేష్, రమణ,కృష్ణబాబు,సూర్య ప్రకాష్, వేణుగోపాల్ రెడ్డి, సుందర్ రాజు , షాబుద్దీన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జబ్బర్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి

## భూకబ్జాలకు పాల్పడుతున్నాడంటూ బాధితుడు గన్నేపల్లి కోటేశ్వర్



తెలంగాణ స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్): ఖిల్లా వరంగల్ మండలం వసంతపూర్ శివారు సర్వే నెంబర్ 109, 110 లో 5 ఎకరాల భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ ధర్మారం కు చెందిన బాయకాని రంజిత్, బొల్లం ప్రతాప్ లకి డబుల్ రిజిస్ట్రేషన్ గన్నేపల్లి కోటేశ్వర్ కి పట్టా పుస్తకం ఉండగానే తరులకు రిజిస్ట్రేషన్ చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి జబ్బర్. గతంలో గన్నేపల్లి కోటేశ్వర్ తో కలిసి వ్యాపారం చేసిన జబ్బర్, తనకి తెలియకుండా మోసపూరితంగా ఒకే భూమిని పలువురికి రిజిస్ట్రేషన్ చేశాడని ఆరోపణ నిన్న మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో బైకని రంజిత్ అనే వ్యక్తి పంట చేను రాబ్ చేసినాడు ఆరు సంవత్సరాల నుండి వ్యాపారి జబ్బర్, గన్నేపల్లి కోటేశ్వర్ ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన. కోటేశ్వర్ భూమిని పలువురికి మోసపూరిత రిజిస్ట్రేషన్లు చేసిన జబ్బర్ పై ట్టపరమైన చర్యలు తీసుకోవాలని కిల వరంగల్ మండల్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు న్యాయం చేయాలని వేడుకోవడం జరిగింది.

# బోయిన్పల్లి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం మరువలేనిదని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు గజ్జెల నాగేష్ అన్నారు. సోమవారం బోయిన్పల్లి లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక నేతలతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ ) ఆగస్ట్,16: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించి భూమి పూజ చేయడం శుభపరిణామం అని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. న్యూ బోయిన్ పల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో మహనీయుల త్యాగాలకు ప్రత్యేక స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. నిజాం ఆగడాలపై సర్వాయి పాపన్న వీరోచితంగా పోరాటం చేశారని అన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తీరు వారి త్యాగాలు చరిత్రలో నిలిచిపోయాయని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సర్వాయి పాపన్న గౌడ్ నిలిచారని, తెలంగాణలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే మహనీయుల త్యాగాల ఫలమే కారణమని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ స్టేట్ వైస్ చైర్మన్ నిరుడు అశోక్ కుమార్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ 1వ వార్డు అధ్యక్షుడు మారుతి గౌడ్ తదితరులు హాజరై, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ యాదవ్, వెంకట్ చారి, ఓం ప్రకాష్ యాదవ్, జెపి యువసేన సభ్యులు, గౌడ సంక్షేమ సంఘం నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు.

## పాపన్న గౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి, టీ.ఎన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు నివాళులు.




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్ ) ఆగస్ట్ 16: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను బోయిన్ పల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా మాజీమంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ లు హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజనులకు కూడా రాజ్యాధికారం ఉండాలని పోరాడి సాధించిన గొప్ప పోరాట యోధుడని, మహారాష్ట్ర ప్రాంతంలో చత్రపతి శివాజీ, దక్షిణాదిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగలులపై దండెత్తి రాజ్యాధికారాన్ని సాధించారని, గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన ధీరోదాత్తుడని,350 ఏళ్ల క్రితమే బహుజనుల కోసం పోరాడిన మహనీయుడని, జమిందారులు, భూస్వాములపై పోరాటం చేసి, సామాన్యులకు సంపద పంచిన వీరుడని, ఒక సామాన్య వ్యక్తి ఎలాంటి ఉన్నత శిఖరాలకు అయినా చేరుకోవచ్చని నిరూపించిన పోరాటయోధుడని, యువత వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు పాపన్న గౌడ్

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భానుక మల్లికార్జున్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) ఆగస్ట్ 18: తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కోసం ఎంతో పోరాటం చేశారని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భానుక మల్లికార్జున్ అన్నారు. బోయిన్ పల్లిలోని గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలకు భానుక మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు బాణాల శ్రీనివాసరెడ్డితో కలిసి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భానుక మల్లికార్జున్ మాట్లాడుతూ... మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మొఘల్ సామ్రాజ్యవాదులను ఎలా సవాల్ చేసి, వారికి కంటిమీద కునుకు లేకుండా చేశాడో, అదే విధంగా మన తెలంగాణ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘల్స్ తో పాటు జమీందారులను ఎదిరించి బడుగు బలహీన వర్గాల బహుజనకు అండగా నిలిచారని ఆయన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), ఆగస్టు 18 :శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375 వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది .ఈ యొక్క కార్యక్రమం మూసాపేటలోని జనతా నగర్ లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జరిగింది.ఈ యొక్క కార్యక్రమం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు మూసాపేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు పండల సతీష్ గౌడ్,కోడిచెర్ల మహేందర్,మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పంటయ్య,పీసీసీ ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూము వినయ్ కుమార్,కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి,నేతలు మాట్లాడుతూ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు 12 మంది సైన్యంతో 12,000 మంది సైన్యం పెంచుకొని ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన వీరుడని గోల్కొండ కి రాజయి 350 ఏళ్ల క్రితమే బహుజనులకు రాజ్యాధికారం అందించిన గొప్ప నాయకుడని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు %దీ%.సుభాష్ గౌడ్,గూడెపు నాగరాజు,సునీల్ కుమార్ యాదవ్,ఐలయ్య యాదవ్,సరూప గౌడ్, సరూప ముదిరాజ్,మూసాపేట్ గౌడ సంఘం నాయకులు,రమేష్ గౌడ్, శంకర్ గౌడ్ ,బిక్షపతి గౌడ్ ,స్వామి గౌడ్ వెంకటేష్ గౌడ్,రాజు గౌడ్, అంతయ్య గౌడ్ ,శివరాజ్ గౌడ్ ,గణేష్ గౌడ్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర వర్షాలు అప్రమత్తంగా ఉండండి

## జిల్లా ప్రజలకు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్) ఆగస్టు 18 : నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల వల్ల ఏ ప్రమాదం సంభవించిన వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చేశామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని, రహదారులపై గాని, ఇతర ప్రదేశాలలో గాని సమస్యలు తలెత్తిన వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వర్షాల వల్ల కలిగే ప్రమాదాలపై తక్షణ స్పందన కలిగే విధంగా పోలీస్ అధికారులను సిద్ధం చేశామని తెలిపారు. వాగులు, చెరువులను అనుకోని ఉండే ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు వాగులు, వంకల వైపు వెళ్లరాదని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు గస్తీ పోలీసులను అప్రమత్తంగా ఉండేలా ఆదేశించామని ఎస్పీ తెలిపారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670551 కు సమాచారం అందించగలరు. పోలీస్ శాఖ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలి: 1.వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. 2.ఇనుప వైర్లపై బట్టలు ఆరబెట్టరాదు. 3.ఇంటి పైకప్పు ఇనుప రేకులను తాకరాదు. 4.శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, మట్టీ గోడల ఇండ్లలో ఉండరాదు. 5.రైతులు బావులు, బోర్ల వద్ద స్టార్టర్ బాక్స్‌లు, ఫ్యూజ్ బాక్స్‌లను తాకరాదు. 6.వరద నీటితో చెరువులు నిండిపోవడం వల్ల చెరువు కట్టలు తెగిపోవచ్చు. అప్రమత్తంగా ఉండండి. 7.చిన్నపిల్లలు, ఈత రాని వారు చెరువుల్లో ఈతకు లేదా చేపల వేటకు వెళ్ళరాదు. 8.వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షం వల్ల రహదారులు దెబ్బతిన్న గుంతలు ప్రమాదకరంగా మారవచ్చు. 9.డ్రైనేజి మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండే అవకాశం ఉంది, జాగ్రత్తగా దవండి. 10.వర్షాల కారణంగా కల్వర్టులు, చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తే వాహనాలతో దాటకండి. 11.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు. 12. వాటర్ ఫాల్స్ సందర్శనలు చేయవద్దు.

# కొలువుదీరిన బిజెపి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గం



కుమ్రం భీం ఆసిఫాబాద్ బిజెపి జిల్లా (శుభోదయం న్యూస్) ఆగస్టు 18 : ఈరోజు నూతన కార్యవర్గం కొలువుదీరినట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం పత్రికా ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఏన్ రామచందర్ రావు గారి ఆదేశానుసారం నూతన జిల్లా కమిటీని ప్రకటించినట్లు అలాగే నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు అరిగెల మల్లికార్జున్, కొవ విజయకుమార్, రాపర్తి ధనుంజయ్,జిల్లా ఉపాధ్యక్షులు బండి రాజేందర్ గౌడ్, పేందర్ మారుతి , పరిపల్లి రాణి , అన్నపూర్ణ సుదర్శన్ గౌడ్,బానోత్ వెంకట్ నాయక్, జిల్లా కార్యదర్శులుఎస్.సోమేశ్వర్, చేవూరి నవీన్ గౌడ్, కేంద్ర సుబోధ్,తాల్లా ఇందిర, చాప్లె ోజా,సమీర్ గుప్తా, జిల్లా కొశధికారి కొలిపాక కిరణ్ కుమార్,కార్యాలయ కార్యదర్శి జాడి సూర్యప్రకాష్,సోషల్ మీడియా ఇన్చార్జి పాలే సంతోష్ ,మీడియా కన్వీనర్ వి . సత్యనారాయణ ఐటీ ఇన్చార్జి,అమిత్ భిశ్వాస్ ,ను భారతీయ జనతా పార్టీ కుమ్రం భీం ఆసిఫాబాద్ నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చెసినట్లు తెలిపారు.

# సీబీఐటీలో అంతర్జాతీయ వాద్యకళాకారిణి డాక్టర్ చైరీన్ కిమ్ ప్రత్యేక ఉపన్యాసం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): గండిపేట్‌లోని చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని చైతన్య గీతి మరియు చైతన్య వాద్య క్లబ్బులు సంయుక్తంగా “ఓపస్ ఎంచాంటింగ్ ఎక్స్‌పీరియెన్స్” పేరుతో ప్రత్యేక అతిథి పరస్పర చర్చా కార్యక్రమాన్ని అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన బహువాద్యకారిణి డాక్టర్ చైరీన్ కిమ్తో కలిసి కళాశాల సెమినార్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించాయి.కార్యక్రమానికి ఆరంభంగా చైతన్య లాస్య విద్యార్థులు క్లాసికల్ నృత్య ప్రదర్శన చేసి సభలో సాంస్కృతిక వాతావరణాన్ని సృష్టించారు. సుమారు 180 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరై డాక్టర్ కిమ్ యొక్క అనుభవాలు, ఆలోచనలను ఆసక్తిగా ఆలకించారు. ప్రపంచవ్యాప్తంగా వాద్యకారిణిగా గుర్తింపు పొందిన ఆమె ప్రదర్శనలు కళారంగానికి ప్రేరణగా నిలుస్తున్నాయి. ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడిన డాక్టర్ చైరీన్ కిమ్ జీవితం, కళ, సంగీతం పట్ల తన తత్వాన్ని పంచుకున్నారు. ఆమె చెప్పిన ముఖ్యాంశాలు మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యానికి అనుసంధానమైందని, ఆత్మవికాసం స్వీయ సంరక్షణతోనే ప్రారంభమవుతుందని వివరించారు. ప్రాక్టీస్ మరియు క్రమశిక్షణ జీవన సవాళ్లను విజయావకాశాలుగా మార్చగలవని నొక్కి చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృఢంగా ఉండాలని, ఇంటర్న్‌షిప్ అవకాశాలను అన్వేషించాలని, కళాశాల జీవితాన్ని ఆస్వాదించాలని, అలాగే ప్రతిరోజూ “నేను నన్ను మెరుగుపరుచుకునే పనులు చేస్తున్నానా?” అని ప్రశ్నించుకోవాలని సూచించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సంగీత ప్రాధాన్యం తగ్గిపోతున్నదని ఆమె విచారం వ్యక్తం చేశారు. సంగీతం కేవలం వినోదం మాత్రమే కాకుండా మనసులను నయం చేసి, హృదయాలను తాకగల శక్తిగా ఉండాలని అన్నారు. యువతను కళ, సృజనాత్మకతను పరిమితులు లేకుండా ఆహ్వానించమని పిలుపునిచ్చారు. “ఏదైనా నచ్చుకోవడం సులభం, కానీ నిజంగా ప్రేమించడం కోసం త్యాగం, సంకల్పం అవసరం” అని ఆమె స్పష్టం చేశారు. ఒకే వ్యక్తి బహువాద్య ప్రదర్శనలకు కావలసిన ఏకాగ్రత, కచ్చితత్వం, మానసిక బలం గురించి వివరించారు. గ్లోబల్ యుగంలో కళాకారులు ఒకరినొకరు ప్రోత్సహించుకుని, కలసి ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా: ప్రొఫెసర్ డాక్టర్ సి. వి. నర్సింహులు, ప్రిన్సిపాల్, డాక్టర్ బి. లింగారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ కె. జగన్నాథరావు, ఇన్‌చార్జ్, చైతన్య సాంస్కృతి డాక్టర్ జి. నటరాజు మరియు డాక్టర్ ఎస్. శివ ప్రియాంక, చైతన్య గీతి మరియు చైతన్య లాస్య ఇన్‌చార్జ్‌లు హాజరై డాక్టర్ కిమ్‌ను హ్వానించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన క్లబ్బుల కృషిని అభినందించారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థి అధ్యక్షులు టీ. సమిత్ మరియు కె. మోక్షిత్ సమన్వయపరచగా, చైతన్య గీతి, చైతన్య వాద్య, చైతన్య లాస్య సభ్యులు చురుకుగా సహకరించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు సంగీతం మరియు కళలను కేవలం సృజనాత్మక వ్యక్తీకరణగా కాకుండా, వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో మార్పు తీసుకువచ్చే శక్తులుగా చూడాలని ప్రేరణ పొందారు.

# డాక్టర్ సాగంటి మంజులకు “పద్మ చక్ర అవార్డు”




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): హనుమకొండ గోపాలపురానికి చెందిన లెక్చరర్, సామాజిక వేత్త, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు, పెయింటింగ్ ఆర్టిస్ట్ ఐన డాక్టర్ సాగంటి మంజులకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ తెలుగు హాస్య నటులు మాజీ మంత్రి శ్రీ బాబు మోహన్ గారి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక “పద్మ చక్ర-2025 అవార్డు” ని హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం సాయంత్రం అందించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా సంగీత, సాహిత్య, సామాజిక, విద్య, చిత్ర కళా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మంజులకు ఈ అవార్డుని ఇవ్వడం సంస్థ కు గర్వకారణం అని, తన వల్ల చాలా మంది చిన్నారులు చిత్ర కళలో రానిస్తున్నారని, తెలుగు సాహిత్యంలో తనదైన శైలిలో కవితలు రాసి చైతన్య పరుస్తూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ, ఉపాధ్యాయ విద్య కళాశాలలో ఎందరో ఉపాధ్యాయులను తయారు చేస్తున్న మంజులకు అవార్డు ఇవ్వడం సంతోషమని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు అభినందించారు. మంజుల మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషిస్తూ, సమాజం పట్ల, కళల పట్ల నా బాధ్యత మరింత పెరిగిందని, మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే దిశగా ప్రోత్సాహిస్తున్న సంస్థ బాద్యులకు, బాబు మోహన్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండం నియోజకవర్గ బీసీ ప్రజా సంఘం ఉపాధ్యక్షుడిగా గర్వాంధుల శ్రీకాంత్ గౌడ్ నియామకం




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా గోదావరిఖని చెందిన గర్వాందుల శ్రీకాంత్ గౌడ్ ని నియమిస్తున్నట్లు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ మరియు రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు పోలవేణి నరేష్ తెలిపారు. గోదావరిఖని లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో పోలవేణి నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బడుగు బలహిన వర్గాల ప్రజలు బీసీ ల హక్కుల పోరాటం కోసం నా వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ పదవి రావడానికి సహకరించి బీసీ నాయకులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రపై పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చ.. విపక్షాలు బాయ్‌కట్




**న్యూఢిల్లీ:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అమెరికా నుంచి శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, కేంద్రమంత్రులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. తాజాగా సోమవారం పార్లమెంట్‌లో శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణంపై పార్లమెంటు ప్రత్యేక చర్చ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. పార్టీల మధ్య రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ.. భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లాను గౌరవించడం పౌరులుగా బాధ్యత అన్నారు. ఈ సమయంలో రాజకీయాలను పక్కకు పెట్టాలని ప్రతిపక్ష నాయకులను కోరారు. "నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు ప్రభుత్వంపైనా దేశం పట్ల గౌరవం లేకపోయినా కనీసం అంతరిక్షంలోకి వెళ్లిన భారతీయుడి పట్ల గౌరవం చూపండి." అని విపక్ష నాయకులను మంత్రి కోరారు. అలాగే కిరణ్ రిజుజు కూడా విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో పాల్గొన్నట్లుగా ఇప్పుడు కూడా పాల్గొనాలని కోరారు. వ్యోమగామి శుభాంశు శుక్లాపై లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చకు ప్రతిపక్షాలు దూరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశి థరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపించారు. శుభాంశు శుక్లాను హీరోగా అభివర్ణించారు. గగన్‌యాన్‌కు ఒక మెట్టుగా పనిచేసిందని పేర్కొన్నారు. జూన్ 25న చేపట్టిన యాక్సియం-4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. రోదసిలో 18 రోజులు గడిపారు. శుభాంశు శుక్లా బృందం జులై 15న భూమికి తిరిగి వచ్చింది. వచ్చిన వెంటనే వ్యోమగాములను క్వారంటైన్ సెంటర్‌కు తరలించారు. ఇక సోమవారం మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈనెల 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో కూడా శుభాంశు శుక్లా పాల్గొంటారని వెల్లడించాయి.

## రాబోయే 24 గంటలు భారీ వర్షాలు..
## నాలుగు జిల్లాలకు రెడ్ అలెర్ట్



**హైదరాబాద్, :** రాబోయే 24గంటల పాటు తెలంగాణకు భారీ నుంచి అత్యంత భారీ వర్ష సూచన హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజాగా పేర్కొంది. ఇందులో భాగంగా నాలుగు జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. అలాగే 19 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ. ఈ జిల్లాలో కూడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వీటితోపాటు మరో 10 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. నేడు ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు నమోదయ్యాయి. గత 24 గంటల్లో రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో అత్యంత భారీ, 12 ప్రాంతాల్లో అతి భారీ, 26 ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ప్రజలు ఈ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు..
## రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడమే మా లక్ష్యం..!



**హైదరాబాద్, :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. సర్దార్ పాపన్న విగ్రహం ఏర్పాటు కోసం శంకుస్థాపన నిర్వహించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వం హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబాన్ని "దేశానికి గొప్ప వరం"గా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ.. మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా "ముస్లిం" పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చుని, కేసులు పెట్టవచ్చుని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## 337కి పెరిగిన మృతుల సంఖ్య



ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదల వల్ల వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వాయువ్య పాకిస్తాన్‌లో సంభవించిన ఈ ప్రకృతి విపత్తుకి మృతుల సంఖ్య 337కి చేరిందని, డజన్ల మందికి పైగా వరదల్లో చిక్కుకున్నారని జాతీయ విపత్తు నిర్వహణ శాఖ తెలిపింది. కిష్త్వార్ జిల్లాలోని చోసిటి అనే మారుమూల గ్రామంలో ఆదివారం రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగించాయి. ఈ జిల్లాలోనే 60 మంది వరకు ఆకస్మిక వరదలకు మృతి చెందారు. 150 మంది వరకు గాయాలపాలయ్యారు. వీరిలో 50 మంది పరిస్థితి విషమంగా ఉందని విపత్తు నిర్వహణ శాఖ వెల్లడించింది.

# నైపుణ్యమే ఉపాధికి కొలమానం



మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో చదువుల్లో హేతుబద్ధమైన సంస్కరణలు రావాలి. నైపుణ్యమే ఉపాధికి కొలమన్న సంగతిని గుర్తించాలి. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు ప్రైవేటు ఉద్యోగాలు కూడా ఎండమావుల్లా తయారవడంతో చదువుకున్న వారి పరిస్థితి 'ముందు నుయ్యి, వెనుక గొయ్యి' చందంగా మారింది. ఉద్యోగాలంటే సాఫ్ట్‌వేర్ రంగమే స్ఫురణకు రావడం సహజం. అయితే అదే సాఫ్ట్‌వేర్ రంగం అనిశ్చిత పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది. టెక్ కంపెనీలు ఉద్యోగులకు లే ఆఫ్‌లు, పింక్ స్లిప్‌లతో వీడ్కోలు సందేశాలు పంపడమే ఇందుకు కారణం. అన్ని టెక్ కంపెనీలు ఇదే బాటలో పయనిస్తున్న కారణంగా ఒక కంపెనీలో ఉద్యోగం తొలగిస్తే, వేరే కంపెనీల్లో ఉద్యోగం లభిస్తుందన్న గ్యారంటీ లేదు. టెక్‌హబ్‌గా పేరొందిన హైదరాబాద్‌లో కూడా అనేక కంపెనీలు ఉద్యోగులకు శ్రీముఖాలు పంపిస్తూ, సెలవంటూ చల్లగా జారుకుంటున్నాయి. ఒక ఏడాదిలోనే అమెజాన్ నాలుగు పర్యాయాలు ఉద్యోగులను ఇంటికి సాగనంపింది. సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ 9 వేల మందికి ఉద్వాసన చెప్పాలని నిర్ణయించుకుంది. సుమారు 12వేల మందికి పైగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు టిసిఎస్ నోటీసులు పంపింది. గూగుల్, ఇంటెల్ కంపెనీలు వేలాది మంది ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు సిద్ధం చేసింది. దాదాపు 20 నుండి 25 లక్షల మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్న హైదరాబాద్ టెక్‌హబ్ ఉద్యోగులను యుద్ధప్రాతిపదికన తొలగించడానికి సంసిద్ధంగా ఉంది. ఎఐ సృష్టించిన పెనుప్రకంపనల్లో సాఫ్ట్‌వేర్ రంగం కకావికలమైపోతున్నది. ఇంకా చదువుకుంటున్న మన యువత అవగాహన లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం కలలు కనడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ కల నెరవేరాలంటే అహరహం శ్రమించాలి. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పట్ల శ్రద్ధ చూపాలి. గతంలో మాదిరిగా ప్రతిభ లేకున్నా ఫేక్ సర్టిఫికెట్లతో, ఫేక్ ఎక్స్‌పీరియన్స్‌తో ఉద్యోగాలు పొందాలను కోవడం ఇక జరగనిపని. పలు దేశాల్లో ఉద్యోగులకంటే స్వయం ఉపాధి ద్వారా అధిక సంపాదన చేస్తున్న వారెంతో మంది ఉన్నారు. దేశ యువత కూడా మూస ధోరణిలో పయనించకుండా సంపాదన కున్న ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. విద్యార్థి దశలోనే నైపుణ్యతకు సానబెట్టాలి. అత్యంత క్రమశిక్షణతో, నైపుణ్యతతో సాగిన ఒకప్పటి మన విద్యావ్యవస్థలోని అంకితభావం వర్తమానంలో అగుపించడంలేదనే విమర్శల్లో నిజంలేకపోలేదు. ఉద్యోగాల వేటలోపడిన యువత నైపుణ్యాన్ని అలవరచుకోకుండా ఇంకా డిగ్రీలను, బట్టీ చదువులను నమ్ముకోవడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. విద్యావంతుల శాతం పెరుగుతున్నది. ప్రభుత్వ ఉద్యోగాలు గగనకుసుమంలా మారిపోయాయి. ప్రైవేటు సంస్థలు కూడా అందరికీ ఉద్యోగాలిచ్చే పరిస్థితుల్లో లేవు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మరింత సన్నగిల్లే అవకాశాలు కనిపించడమే కాకుండా ఉద్యోగ భద్రత కూడా ప్రశ్నార్ధకం కావచ్చు. ఒకప్పుడు భారత్‌తో సహా అనేక ప్రపంచ దేశాలు నిరుద్యోగ సమస్యతో సతమతమైన విషయాన్ని మరువలేం. పెరిగిన అవసరాలు మానవ జీవితాలను దుర్భరం చేస్తున్న దశలో అనేక మంది మేధావులు, ఆర్థిక నిపుణులు ప్రపంచ వాణిజ్యాన్ని సరళతరం చేసారు. సరళీకృత ఆర్థిక విధానాలకు అంకురార్పణ గావించారు. గ్లోబలైజేషన్ వలన వివిధ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు మెరుగైనాయి. సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచమంతా విస్తరించింది. ప్రపంచం ఒక కుగ్రామంగా మారింది. అనేక రంగాలు ప్రపంచంతో అనుసంధానించబడ్డాయి. వ్యవసాయ ఆధారిత దేశాలు కూడా సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చెందాయి. వ్యవసాయమే ప్రధాన ఉపాధిగా జీవించే యువతకు వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. నిరుద్యోగ సమస్య తీవ్రత తగ్గింది. అవకాశాలు ఇబ్బడిముబ్బడిగా వచ్చి చేరడంతో ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరడానికి యువతకు మార్గం సుగమం కాబడింది. విద్య, ఉద్యోగ రంగాల్లో పోటీతత్వం పెరిగిన కారణంగా ఉద్యోగాల్లో ప్రతిభ కీలకంగా మారింది. నైపుణ్యానికే అగ్రతాంబూల మిచ్చే పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రతిభకు అర్థం మారింది. తాము చదివిన చదువుల్లో, చేస్తున్న ఉద్యోగాల్లో నైపుణ్యత అవసరం. మారుతున్న పరిస్థితులకు, సాంకేతిక ప్రపంచంలో వెల్లువెత్తుతున్న నూతన పరిజ్ఞానానికి అనుగుణంగా యువత తమను తాము ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. కృత్రిమమేధ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కృత్రిమ మేధ వలన ప్రస్తుతమున్న ఉపాధి అవకాశాలకు గండి పడే అవకాశాలున్నాయి. వందల సంఖ్యలో చేసే ఉద్యోగాలను కేవలం పదుల సంఖ్యలో పూర్తి చేసే సాంకేతిక పరిజ్ఞానం రావడంతో ఇక నుంచి ఉపాధి అవకాశాలు అందుకోవడం అంత సులభం కాదు. స్కిల్ డెవలప్‌మెంట్ వల్లనే ఉద్యోగాలు లభిస్తాయి. నైపుణ్యం ఉంటేనే ఉపాధి అవకాశాలు దరికి చేరతాయి. ప్రభుత్వ ఉద్యోగాలు దొరకని నేపథ్యంలో కష్టమైనా ఇష్టంగా మలచుకుని సాఫ్ట్‌వేర్ ఆఫీసుల్లోనే పని చేయాలనే తత్వం నేటి యువతలో ప్రబలింది. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగం అనేక ఒడిదుడుకుల మధ్య నడుస్తున్నది. కాబట్టి నైపుణ్యాల దిశగా యువతను నడిపించాలి. 2030వ సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని నేటి యువతలో సాంకేతిక, వృత్తి నైపుణ్యాలు పెంపొందించాలి. ఏ దేశమైనా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే ప్రతీ ఒక్కరూ చదువుకోవాలి. ఆ చదువు ద్వారా నైపుణ్యాన్ని అలవరచుకోవాలి. ప్రపంచమంతా యాంత్రీకరణ దిశగా, కృత్రిమ మేధ వైపు పయనిస్తుంటే ఇంకా చాలా దేశాలలో విద్యార్థులకు సరైన బోధన అందడం లేదు. అరకొర సదుపాయాలతో, విద్యాప్రమాణాల లేమితో చదువుకున్నా, చదువుకొన్నా శూన్య ఫలితాలే వస్తున్నాయి. ఐరాస ఆశించిన ఫలితాలు రావాలంటే నాణ్యమైన విద్యతోపాటు, సాంకేతిక నైపుణ్యం యువతకు అందేటట్టు చూడాలి. గ్రామీణ ప్రాంత యువతలో ప్రస్తుత పరిస్థితి అధ్వానంగా ఉంది. ఆర్థిక అసమానత్వం వలనే యువతకు సరైన విద్య దొరకడం లేదు. ఆర్థిక స్తోమత కలవారు పట్టణాలకో, నగరాలకో వలసపోయి వృత్తిపరమైన, సాంకేతిక పరమైన నైపుణ్యాలను అలవరచుకుని ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారు. ఆర్థిక స్తోమత లేని వారంతా నైపుణ్యాలకు దూరమై, చదువుకున్నా, నిరక్షరాస్యులుగానే పరిగణింపబడుతున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బాల్యం నుండే విద్యార్థులకు చదువుల్లో బలమైన పునాది పడాలి. సృజనాత్మకత, సునిశిత పరిశీలన, శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక పరమైన అంశాల్లో తగిన శిక్షణ నివ్వాలి. ఉన్నత విద్యలో నైపుణ్యత సాధిస్తేనే ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

# మానవత్వమా.. ఏదీ నీ చిరునామా?



గాజాలో పరిస్థితులు నరకం కంటే అధ్వానంగా మారాయని ఇటీవల రెడ్ క్రాస్ సంస్థకు చెందిన అంతర్జాతీయ కమిటీ చీఫ్ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలుగా కనిపిస్తున్నాయి. 'గాజా ప్రజలకు మనుషులుగా దక్కవలసిన కనీస గౌరవం కూడా లభించడం లేదు.. అది మనందరి మనస్సాక్షినీ కలచివేయాలి' అంటూ ఆక్రోశించిన ఆమె, పాలస్తీనియన్ల కష్టాలకు ముగింపు పలికేందుకు, ఇజ్రాయెల్ బందీల విడుదలకు ప్రపంచ దేశాలు మరింతగా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. కానీ, జరుగుతున్నదేమిటి? గాజాలో ఏడాదిన్నరగా కొనసాగుతున్న నరమేధాన్ని కళ్లప్పగించి చూడటం తప్ప యుద్ధాన్ని ఆపేందుకు గానీ, విధ్వంసకాండకు పాల్పడుతున్న ఇజ్రాయెల్‌ను కట్టడి చేసేందుకు గానీ ప్రపంచ దేశాలు చేపట్టిన చర్యలు శూన్యం. దరిమిలా, యుద్ధపిపాసిగా మారిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మరింత పేట్రేగిపోతున్నారు. గాజాను తుడిచిపెట్టాలన్న ఏకైక లక్ష్యంతో ఆయన కొనసాగిస్తున్న జనహననానికి అడ్డూ అదుపూ లేకుండాపోతోంది. యుగాలు మారినా, కాలాలు మారినా యుద్ధనీతి అనేది ఒకటి ఉంటుంది. శత్రువు వెన్నుచూపి పారిపోతున్నప్పుడు, చేతిలో ఆయుధం లేనప్పుడు, శరణుజొచ్చినవారిని చంపరాదనేది ఒకప్పటి నియమం. ఈ ఆధునిక కాలంలోనూ ఇలాంటివి లేకపోలేదు. ముఖ్యంగా యుద్ధసమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను పేర్కొంటూ 1949 లో జెనీవా ఒప్పందం కొన్ని అదనపు సవరణలతో అమలులోకి వచ్చింది. యుద్ధసమయంలో పాటించవలసిన విధివిధానాలను ఈ ఒప్పందం విడమరచి చెబుతోంది. జనావాసాలపై దాడులు చేయకూడదని, చేతికి చిక్కిన శత్రువును చిత్రహింసల పాల్జేయరాదని, బందీలపై ఎలాంటి వైద్య, శాస్త్రపరమైన ప్రయోగాలు చేయరాదని%ొ% ఇలా ఎన్నో నిబంధనలు ఈ ఒప్పందంలో చోటుచేసుకున్నాయి. జెనీవా ఒప్పందంపై సంతకాలు చేసిన దేశాలన్నీ వీటిని తూచ తప్పకుండా పాటించవలసిందే. కానీ, ఈ ఒప్పందంపై సంతకం చేసిన ఇజ్రాయెల్ మాత్రం వాటిని ఉద్దేశపూర్వకంగా కాలరాస్తోంది. గాజాలో ఆహారం కోసం సహాయ పంపిణీ కేంద్రాలవద్దకు వెళ్తున్న అన్నార్తులపై కాల్పులు జరిపి, 25 మంది అమాయకులను పొట్టనబెట్టుకోవడం ఇందుకు తాజా ఉదాహరణ. ఈ తరహా కాల్పులలో ఇప్పటికే వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. హమాస్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలయ్యాక గాజాలో ఇప్పటివరకూ 70వేల మందికి పైగా కన్నుమూసినట్లు పత్రికలు, వార్తాప్రసార సాధనాలు ఘోషిస్తున్నాయి. ఇక, ఇజ్రాయెల్ దాడుల్లో క్షతగాత్రులైనవారి సంఖ్య లక్షల్లోనే ఉంటుందంటే అతిశయోక్తి కాదు. అంతర్జాతీయ మానవతావాద సంస్థలు అందించే సహాయంపైనా నిన్నమొన్నటివరకూ ఆంక్షలు విధించిన ఇజ్రాయెల్, ఇప్పుడు కనికరించి, అందుకు సరేనన్నా, హెలికాప్టర్లలోంచి జారవిడుస్తున్న ఆహార పొట్లాలకోసం పరుగెడుతున్నవారిని కాల్చి చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతోంది. నాలుగు రోజుల క్రితం గాజాలోని అల్ షిఫా ఆసుపత్రిపై బాంబు దాడులు జరిపి, ప్రముఖ వార్తాసంస్థ అల్ జజీరాకు చెందిన నలుగురు జర్నలిస్టులను పొట్టనబెట్టుకుంది. పాత్రికేయుల ప్రాణాలు తీసినందుకు క్షమాపణ చెప్పవలసిందిపోయి, ఆ నలుగురిలో ఒకరు హమాస్ ఉగ్రవాది అంటూ బురదజల్లడం నెతన్యాహు ప్రభుత్వానికే చెల్లింది. పైపెచ్చు, హమాస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయడం మినహా తమకు మరో మార్గం లేనందున దాడులు తీవ్రతరం చేశామని, ఈ విషయాన్ని అగ్రరాజ్యాధినేత ట్రంప్ మహాశయుడికి కూడా చేరవేశామన్న నెతన్యాహు ప్రకటనను గమనిస్తే, ట్రంప్ పచ్చజెండా ఊపిన పిమ్మటే అల్ జజీరా జర్నలిస్టులను ఇజ్రాయెల్ హతమార్చిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉక్రెయిన్ పై రష్యా అధినేత సాగిస్తున్న దమనకాండను పదేపదే ఖండిస్తున్న ట్రంప్, గాజాపై తన మిత్రదేశమైన ఇజ్రాయెల్ చేస్తున్న దుర్మార్గాలపై నోరు మెదపకపోవడం శోచనీయం. తాను అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టడానికి ముందే రష్యా -ఉక్రెయిన్, ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాలు ఆగిపోవాలని, లేదంటే ఊరుకోననీ బీరాలు పలికిన పెద్దమనిషి, ఈ ఏడు నెలలుగా చేసిందేమీ లేకపోగా నోబెల్ శాంతి బహుమతి తనకు దక్కడం లేదని ఆక్రోశించడాన్ని చూసి ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు. అంతర్జాతీయంగా ఒప్పందాలు, ఒడంబడికలు ఎన్ని కుదిరినా, వాటిని కాలరాచే దేశాలపై పకడ్బందీ చర్యలు లేనప్పుడు అవి వృథా అనే చెప్పాలి. జెనీవా ఒప్పందాన్ని పాటించకపోతే ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేయవచ్చు. కానీ ఇప్పుడు ఆ సంస్థే ఉత్సవ విగ్రహంగా మారింది. ఐక్యరాజ్య సమితి చేసే విజ్ఞాపనలకు, ఆదేశాలకు ఏమాత్రం విలువ లేదని తాజా యుద్ధాలు చెప్పకనే చెబుతున్నాయి. మరోవైపు సంక్షోభ సమయాలలో ప్రపంచ దేశాలకు పెద్దన్నగా నిలబడి, మధ్యవర్తిత్వం నెరిపే అమెరికా.. ట్రంప్ పగ్గాలు చేపట్టాక ఫక్తు వ్యాపార సంస్థగా మారిపోయింది. ఈ నేపథ్యంలో గాజావాసులకు దిక్కెవరు?

# నిర్మూలించవలసింది రేబిస్ వ్యాధినే!



భారతదేశంలో వీధి కుక్కల సమస్య ఒక పాత కథ. కానీ ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలు ఈ సమస్యపై ఒక కొత్త చర్చకు తెరలేపాయి. ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్క కూడా కనిపించకూడదు అని ఢిల్లీ ప్రభుత్వం, మున్సిపాలిటీలకు సుప్రీంకోర్టు విధించిన ఎనిమిది వారాల గడువు ఈ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో స్పష్టం చేసింది. పెరుగుతున్న రేబిస్ వ్యాప్తి, కుక్క కాటు కేసులు ఈ కఠిన నిర్ణయానికి కారణమయ్యాయి. ఈ సంక్షోభానికి మూలాలను, రేబిస్ మరణాలను, దీనిని పరిష్కరించడానికి శాస్త్రీయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. వీధి కుక్కల సమస్య ఒక సంక్లిష్టమైన, సున్నితమైన అంశం. ఒకవైపు పెరుగుతున్న కుక్క కాటు కేసులు, రేబిస్ మరణాలు ప్రజల్లో భయాందోళనలను పెంచుతుంటే, మరోవైపు జంతు ప్రేమికులు వీధి కుక్కల సంరక్షణ కోసం పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలో కుక్కలను చంపకుండా రేబిస్ను పారదోలే మార్గాన్ని చూడాలి. మనుషుల భద్రత, జంతువుల హక్కులను కాపాడుతూ, రేబిస్ను పూర్తిగా నిర్మూలించడమే మన ముందున్న అసలైన లక్ష్యం కావాలి. వీధి కుక్కల బెడద కేవలం ఢిల్లీ సమస్య కాదు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వీధి కుక్కల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతోంది. ఇది కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం కాలేదు. గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ వో), వివిధ రాష్ట్ర ప్రభుత్వాల గణాంకాల ప్రకారం చాలా ఆందోళనకరంగా ఉంది. ఒడిశాలో ప్రతి 1,000 మంది జనాభాకు దాదాపు 40 వీధి కుక్కలు ఉన్నా యి. దీనివల్ల ఆ రాష్ట్రంలో సుమారు 1.8 మిలియన్ల కుక్కలు ఉన్నాయని అంచనా. ఇక్కడ ఏటా 1,000కి పైగా రేబిస్ మరణాలు సంభవిస్తున్నాయి. అలాగే ఉత్తరప్రదేశ్లో ప్రతి 1,000 మందికి 20కి పైగా కుక్కలు ఉండడంతో మొత్తం సంఖ్య సుమారు 4 మిలియన్లకు చేరుకుంది. ఆ రాష్ట్రంలో ఏటా సుమారు 4,300 రేబిస్ మరణాలు సంభవిస్తున్నాయి. హర్యానాలో 0.8 మిలియన్లు, రాజస్థాన్ లో 1.2 మిలియన్ల కుక్కలు ఉన్నాయి. బీహార్లో ప్రతి 1,000 మంది జనాభాకు 18 కుక్కలు ఉండగా, సుమారు 2.1 మిలియన్ల కుక్కలు ఉన్నాయి. ఇక్కడ ఏటా 800కి పైగా మంది చనిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రతి 1,000 మందికి 15 కుక్కలు ఉండగా, మొత్తం వాటి సంఖ్య 1.6 మిలియన్లు ఉంది. ఇక్కడ సగటున 600కి పైగా రేబిస్ మరణాలు సంభవిస్తున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. తెలంగాణ, ఢిల్లీ ఎన్ సీఆర్ ప్రాంతాల్లో కూడా వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. తెలంగాణలో ప్రతి 1,000 మందికి 10-12 కుక్కలు ఉండగా, సుమారు 1 మిలియన్ కుక్కలు ఉన్నాయని అంచనా. ఇక్కడ ఏటా 100-150 రేబిస్ మరణాలు నమోదవుతున్నాయి. ఢిల్లీ ఎన్ సీఆర్ లో ప్రతి 1,000 మందికి సుమారు 8 కుక్కలు ఉండగా, అంచనా సంఖ్య 0.8-1 మిలియన్లు. ఇక్కడ ఏటా 50-100 రేబిస్ మరణాలు సంభవిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల్లో కూడా వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. అనేక రాష్ట్రాల్లో కుక్కకాటు కేసులు విపరీతంగా పెరిగి, ప్రజల భద్రతకు పెను సవాలుగా మారింది. రేబిస్ వ్యాధి ఒక నిశ్శబ్ద హంతకిలా దేశంలో మరణాలకు కారణమవుతోంది. డబ్ల్యూహెచ్‌వో అంచనాల ప్రకారం భారతదేశంలో ప్రతి సంవత్సరం 18,000 నుంచి 20,000 మంది రేబిస్ కారణంగా చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే రేబిస్ మరణాల్లో 36 శాతం భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. ప్రభుత్వం అధికారికంగా నమోదు చేసే మరణాల సంఖ్య చాలా తక్కువగా ఉన్నప్పటికీ, నిపుణుల ప్రకారం ఇది వాస్తవానికి చాలా ఎక్కువగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్యం అందక మరణిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉంది. ఇటీవల ఒడిశాలోని గంజాం జిల్లాలో కేవలం రెండు నెలల్లో 15 మంది, ఉత్తరప్రదేశ్లోని ఒక గ్రామంలో ఐదుగురు పిల్లలు రేబిస్ బారినపడి మరణించడం ఈ సమస్య తీవ్రతకు ప్రత్యక్ష నిదర్శనం. ఇలాంటి విషాదాలు దేశంలో చాలా చోట్ల నిత్యం జరుగుతున్నాయి. రేబిస్ వ్యాధి బారిన పడితే మరణం దాదాపు ఖాయం. దీనికి చికిత్స లేదు. అందువల్ల నివారణ ఒక్కటే మార్గం. ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కార్యక్రమాలు నగరాలకే పరిమితమై, గ్రామీణ ప్రాంతాల్లో సరైన అమలు లేకపోవడం వల్ల కుక్కల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. డబ్ల్యూహెచ్ వో సిఫార్సు చేసిన 70 శాతం కుక్కలకు టీకాలు వేసే లక్ష్యం ఇంకా చాలా దూరంలో ఉంది. దీనివల్ల హెర్డ్ ఇమ్యూనిటీ సాధించలేకపోతున్నాం. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నిర్వహణ సరిగా లేకపోవడంతో, కుక్కలకు ఆహారం సులభంగా లభించి వాటి జనాభా మరింత పెరుగుతోంది. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో రేబిస్ టీకాలు అందుబాటులో లేకపోవడం వల్ల కుక్క కాటుకు గురైన వారికి సకాలంలో వైద్యం అందడం లేదు. వీధి కుక్కలను చంపడం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కాదు. దీనికి బదులుగా శాస్త్రీయ, వ్యవస్థీకృత, సుస్థిరమైన విధానాలను అనుసరించాలి. ఇందుకు తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలి. తక్షణ చర్యలుగా రాష్ట్రాలవ్యాప్తంగా వీధి కుక్కల సంఖ్యను కచ్చితంగా అంచనా వేసేందుకు పూర్తి స్థాయిలో సర్వే చేయాలి. ప్రతి జిల్లాలోనూ 24/7 కుక్క కాటు, రేబిస్ కేసులు నివేదించడానికి హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయాలి. కుక్క కాటుకు గురైన వారికి 24 గంటల్లోగా టీకా అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పోస్ట్ ఎక్స్పోజర్ ప్రొఫైలాక్సిస్ (పీఈపీ) సదుపాయాలు కల్పించాలి. మధ్యకాలిక చర్యలుగా క్యాచ్-న్యూటర్-వ్యాక్సినేట్-రిటర్న్ (సీఎన్ వీఆర్) విధానాన్ని తీసుకురావాలి. ఈ విధానం వీధి కుక్కల జనాభాను నియంత్రిస్తుంది. వాటికి టీకాలు వేసి రేబిస్ను అరికడుతుంది. ముంబై, జైపూర్ వంటి నగరాల్లో ఇది విజయవంతమైంది. గోవాలో 'మిషన్ రేబిస్' సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించారు. డబ్ల్యూహెచ్ వో ప్రమాణాల ప్రకారం కనీసం 70 శాతం కుక్కలకు టీకాలు వేయడం ద్వారా హెర్డ్ ఇమ్యూనిటీ సాధించవచ్చు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృతమైన డ్రైవ్లు నిర్వహించాలి. గార్బేజ్ మేనేజ్మెంట్ నిర్వహించాలి. వీధి కుక్కలకు ఆహార వనరులు లభించకుండా చెత్తను సక్రమంగా నిర్వహించడం ద్వారా వాటి జనాభా పెరుగుదలను అరికట్టవచ్చు. హైదరాబాద్లోని జీహెచ్ ఎంసీ ఈ విషయంలో మంచి ఫలితాలు సాధించింది. దీర్ఘకాలిక చర్యలుగా ప్రజా అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. పాఠశాలలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు రేబిస్, కుక్కల ప్రవర్తన గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీకి స్టెరిలైజేషన్, షెల్టర్ నిర్వహణ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల కోసం స్థిరమైన నిధులను కేటాయించాలి. ఏబీసీ రూల్స్-2023 ను పటిష్టంగా అమలు చేయాలి. వీధి కుక్కల సమస్యకు చంపడం ఒక శాశ్వత పరిష్కారం కాదు. మానవ భద్రతను కాపాడుతూ, అదే సమయంలో జంతు హక్కులను రక్షించడం ఈ సమస్యకు సమతౌల్య పరిష్కారంగా ఉంటుంది. సుప్రీంకోర్టు ఆదేశాలు కేవలం ఒక హెచ్చరిక మాత్రమే. దీనిని అనుసరించి శాస్త్రీయమైన, వ్యవస్థీకృత విధానాలను అమలు చేయడం ద్వారానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే ఈ సంక్షోభాన్ని అధిగమించగలం.

## జలదిగ్బంధంలో ఆర్థిక రాజధాని.. జనజీవనం అస్తవ్యస్తం



**న్యూఢిల్లీ,:** ఆర్థిక రాజధాని ముంబైను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ముంబై నగరం అతలాకుతలం అయింది. రహదారులన్నీ జలమయం అయ్యాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తం అయింది. రోడ్లపై మోకాలి లోతు నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో పాఠశాలలకు బీఎంసీ సెలవు ప్రకటించింది. ఇక లోకల్ ట్రైన్లు కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. గత శనివారం మొదలైన వర్షాలు ఏకధాటిగా కురుస్తున్నాయి. మూడు రోజుల నుంచి నిరంతరాయంగా వాన పడుతూనే ఉంది. సోమవారం ఉదయం కూడా భారీ వర్షం కురిసింది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముంబైలోని కుర్లా, సియోన్, కింగ్స్ సర్కిల్, హింద్మాతా, అంధేరి, పరేల్ వంటి లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. దక్షిణ ముంబైలోని కింగ్స్ సర్కిల్‌లో మోకాలి లోతు నీరు నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక జేపీ రోడ్, మిలన్ సబ్‌వే, ఎల్‌బీఎస్ రోడ్‌లోని అంధేరి వెస్ట్ ప్రాంతంలో కూడా భారీగా వర్షపునీరు ఆగిపోయింది. దీని కారణంగా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాబోయే కొన్ని గంటలు వర్షం ఇలాగే కొనసాగితే రైల్వే ట్రాక్‌లు మునిగిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే కుర్లా స్టేషన్‌లోని సెంట్రల్ రైల్వే ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ప్రస్తుతం సెంట్రల్, హార్బర్ రైల్వే లైన్‌లలో స్థానిక రైళ్లు 15 నుంచి 20 నిమిషాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంబైలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఉదయం సెషన్‌లో పిల్లలను పాఠశాలల నుంచి సురక్షితంగా ఇంటికి పంపించడానికి ఏర్పాట్లు చేయాలని ముంబై సంరక్షక మంత్రి ఆశిష్ షెలార్ మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనను ఆదేశించారు. రాబోయే కొన్ని గంటలు వర్షం కొనసాగే అవకాశం ఉన్నందున పోలీసులు, పౌరులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఏదైనా నీటి ఎద్దడి సంఘటన జరిగితే అత్యవసర నంబర్‌కు సంప్రదించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

## వైఎస్ జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్.. మాకు మద్దతివ్వండి..!



**అమరావతి,:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన ఎన్డీఏ.. ఉపరాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.. ఎన్నిక ఏకగ్రీవం అయ్యేలా భారతీయ జనతా పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టింది. విపక్ష పార్టీలు అభ్యర్థి పెట్టకుండా తమ అభ్యర్థికే మద్దతు పలకాలని చర్చలు మొదలు పెట్టారు కమలనాథులు. ప్రతిపక్ష నేతల మద్దతు కోసం వాళ్లతో చర్చించడానికి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు.. ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోనూ ఫోన్‌లో మాట్లాడిన రాజ్‌నాథ్.. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కూడా ఫోన్ చేశారు.. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని వైఎస్ జగన్ ను కోరారు రాజ్‌నాథ్ సింగ్.. రాజ్యసభలో వైసీపీకి ఏడుగురు సభ్యుల బలం ఉండగా.. ఇటు లోక్‌సభలో వైసీపీకి నలుగురు సభ్యులు ఉన్నారు.. దీంతో, వైసీపీ అధినేతకు ఫోన్ చేసి.. మద్దతుకోరారు రాజ్‌నాథ్.. ఇక, బీజేపీ ప్రతిపాదనపై పార్టీ నేతలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు వైఎస్ జగన్.. అయితే, బీజేపీ ప్రతిపాదనపై వైసీపీ సానుకూలంగా స్పందించే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.. గతంలోనూ పలు సందర్భాల్లో బీజేపీకి మద్దతుగా నిలిచారు వైఎస్ జగన్.. ఇక, ఇటీవలే రాహుల్ గాంధీపై వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేయడంతో.. ఇప్పుడు కూడా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్ జగన్ మద్దతు ప్రకటిస్తారనే చర్చ సాగుతోంది..

## ముదురుతున్న ఓట్ల చోరీ వివాదం..
## సీఈసీపై అభిశంసన తీర్మానం పెట్టేందుకు ప్లాన్





**అమరావతి,:** దేశ వ్యాప్తంగా ఓట్ల చోరీ వివాదం ముదురుతోంది. ఎన్నికల సంఘం-ఇండియా కూటమి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అధికార పార్టీకి మద్దతుగా ఎన్నికల సంఘం పనిచేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. కొన్ని ఆధారాలను కూడా రాహుల్‌గాంధీ చూపించారు. దీనికి కౌంటర్‌గా ఆదివారం ఎన్నికల సంఘం ప్రెస్‌మీట్ నిర్వహించింది. సీఈసీ జ్ఞానేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఓట్ల చోరీపై ఆధారాలు చూపించాలని.. లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాజాగా సీఈసీ జ్ఞానేష్‌కుమార్‌పై అభిశంసన తీర్మానం పెట్టాలని ప్రతిపక్ష కూటమి భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం ఉంటున్నది. కానీ ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంత బలం లేదు. ఈ నేపథ్యంలో అభిశంసన తీర్మానం పెడతారా? లేదా? అని తేలాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈసీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ బీహార్‌లో యాత్ర చేపట్టారు. 16 రోజుల పాటు ఓటరు అధికార్ యాత్ర పేరుతో యాత్ర చేపట్టారు. తేజస్వి యాదవ్‌తో కలిసి రాష్ట్రంలో యాత్ర చేస్తున్నారు. బీజేపీతో ఎన్నికల కమిషన్ కుమ్మక్కై ఓట్లు దొంగిలిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. త్వరలోనే బీహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. సమయం తక్కువగా ఉండడంతో దాడి తీవ్రతరం చేశారు. దేశమంతా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు దొంగతనం జరుగుతుందని స్వరం పెంచారు. బీహార్‌లో అక్టోబర్ లేదా నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇక్కడ ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి ఢీ అంటే ఢీ అన్నట్టుగా ఫైట్ చేస్తున్నాయి. అయితే ప్రజలు ఈసారి ఏ పార్టీకి అధికారం కట్టబెడతారో చూడాలి.

## ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవమేనా?



**అమరావతి,:** ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం అయ్యేలా బీజేపీ ప్రయత్నాలు మొదలు పెట్టింది. విపక్ష పార్టీలు అభ్యర్థి పెట్టకుండా తమ అభ్యర్థికే మద్దతు పలకాలని చర్చలు మొదలు పెట్టారు కమలనాథులు. ప్రతిపక్ష నేతల మద్దతు కోసం వాళ్లతో చర్చించడానికి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. సెప్టెంబర్ 9 న ఉపరాష్ట్రపతి ఎన్నిక కోసం పోలింగ్ జరగనుంది. ఆగస్టు 21 నామినేషన్లకు చివరి రోజు. దాంతో ఇప్పటికే ఎన్డీయే తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను ప్రకటించింది. రాధాకృష్ణన్ అభ్యర్థిత్వంపై ఎన్డీయే కూటమిలో ఎటువంటి అభ్యంతరాలు లేవు, ఉండవు కూడా. అయితే తమ అభ్యర్థి గెలుపు కోసం కావాల్సిన పూర్తి మెజారిటీ తమకు ఉన్నప్పటికీ, ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేలా ప్రయత్నాలు చేస్తుంది ఎన్డీయేలో పెద్దన్న కమలం పార్టీ. పార్లమెంట్ లో ప్రస్తుతం ప్రాతినిధ్యం ఉన్న అన్ని పార్టీలతో చర్చలు జరిపే బాధ్యతలను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు అప్పగించారు. ఇప్పటికే రాజ్‌నాథ్ సింగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, డిఎంకే చీఫ్, తమిళనాడు సీఎం స్టాలిన్, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలతో మాట్లాడారు. అయితే అభ్యర్థిని పెట్టే విషయంలో ఇంకా ఇండియా కూటమి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే ఓడినా సరే తమ అభ్యర్థిని బరిలో దించాలనే అభిప్రాయాన్ని ఇండియా కూటమి నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ, ఉభయ సభల్లో ఏ కూటమికెంత బలం? ప్రస్తుతం పార్లమెంట్ లో అధికారపక్షం ఎన్డీయే కూటమిగా, ప్రతిపక్షం ఇండియా కూటమిగా ఉన్నాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు బిఆర్ఎస్, వైఎస్ఆర్సిపిలు న్యూట్రల్ గా ఉన్నాయి. న్యూట్రల్ గా ఉన్న పార్టీలు పరిస్థితులు నిర్ణయాలకు అనుగుణంగా సభలో సమయాన్ని బట్టి వ్యవహరిస్తున్నాయి. లోక్ సభలో మొత్తం 543 లో ఒక సీటు ఖాళీగా ఉంది. రాజ్యసభలో 5 ఖాళీలు ఉన్నాయి. ప్రస్తుత ఎలక్ట్రోరల్ లో 782 మంది ఎంపీలు. 782 ఎంపీల్లో లోక్ సభ నుంచి 542, రాజ్యసభ నుంచి 240 మంది ఉన్నారు. ఎన్డీయేకు లోక్ సభలో 293 రాజ్యసభలో 132 మంది మద్దతు నేరుగా ఉంది. ఇండియా కూటమి లోక్ సభలో 234 రాజ్యసభలో 77 మంది మద్దతు నేరుగా ఉంది. మరో పక్క ఉభయ సభల్లో కలిపి 46 మంది ఎంపీలు ఎటు వైపు లేరు. న్యూట్రల్ గా ఉన్న ఎంపీలను తమ అభ్యర్థికి ఓటు వెయ్యాలని ఇప్పటికే రంగంలోకి దిగిన ఎన్డీయే.

# హ్యూమనాయిడ్ రోబోలు ఆటగాళ్లు.. అమ్మలు..




హ్యూమనాయిడ్ రోబోలు.. అచ్చం మనలానే ఉండే, ఆలోచించగలిగే రోబోలు. ఇవి మన జీవితంలో భాగమైపోయే రోజులు మరెంతో దూరంలో లేవు. చైనాలో జరుగుతున్న రోబో గేమ్స్.. ఏకంగా గర్భం దాలుస్తున్న రోబో.. రోబోల షాపింగ్ మాల్‌లే ఇందుకు నిదర్శనం.

### రోబోల గేమ్స్

చైనాలోని బీజింగ్‌లో ప్రపంచంలోనే మొట్టమొదటి హ్యూమనాయిడ్ రోబో గేమ్స్.. శుక్రవారం నుంచి 3 రోజులపాటు జరిగాయి. అమెరికా, జర్మనీ, జపాన్ వంటి 16 దేశాలకు చెందిన హ్యూమనాయిడ్ రోబో క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏయే క్రీడలు: ఫుట్‌బాల్, పరుగు పందేలు, మార్షల్ ఆర్ట్స్, డ్యాన్స్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్, ఔషధాలు వేరు చేయడం, వస్తువులను జాగ్రత్తగా తీసుకోవడం, క్లీనింగ్ సేవలు వగైరా

### ఎన్ని టీములు: 280

మొత్తం ఎన్ని రోబోలు: సుమారు 500కుపైగా

టికెట్ ధర: సుమారు రూ.1,600 నుంచి రూ.7,000 వరకు

విశేషాలు: ఒక ఫుట్‌బాల్ మ్యాచ్‌లో నాలుగు రోబోలు ఒకరినొకరు ఢీకొట్టి పడిపోయాయట. లేవలేకపోతుంటే.. వాటిని నిర్వాహకులు లేపుతుంటే చూసిన వాళ్లంతా తెగ నవ్వుకున్నారట. 1500 మీటర్ల పరుగు పందెంలో మరో రోబో పరిగెడుతూ పరిగెడుతూ హఠాత్తుగా పడిపోయిందట. 'చార్జింగ్ అయిపోయిందేమో' అని తెగ జోకులు వేసుకున్నారట. విజేత సుమారు 6.29 నిమిషాల్లోనే గమ్యం చేరుకుందట. ఈ విభాగంలో మనుషుల వరల్డ్ రికార్డు 3.26 నిమిషాలట.

ముక్తాయింపు: ఏతావాతా తేలిందేంటంటే.. ఈ హ్యూమనాయిడ్లు పూర్తిస్థాయిలో తమంతట తాము పనిచేయలేకపోయాయట. మనుషుల సాయం కావాల్సి వచ్చిందట.

### ఏ పనైనా చేసిపెడతాయ్!

రోబోలు బాబూ.. రోబోలు.. ఇళ్లు తుడిచి, బట్టలు ఉతికే రోబోలు.. మీ దుకాణంలో నమ్మకంగా, సమర్థంగా పనిచేసే రోబోలు.. ఇలాగే అమ్ముతూ ఉంటారేమో అక్కడ.

ఎక్కడ: బీజింగ్‌లో.. ప్రపంచంలోనే మొట్టమొదటి రోబో షాపింగ్ మాల్ తెరిచారట. అక్కడి హైటెక్ ఈ-టౌన్ డిస్ట్రిక్ట్‌లో ఈ మాల్‌లో 100 రకాల రోబోలు అమ్మకానికి పెట్టారట.

కనీస ధర: సుమారు రూ.25వేలు. గరిష్టంగా లక్షల నుంచి కోట్ల వరకు ఉందట.

ఆకర్షణ: అల్బర్ట్ ఐన్‌స్టీన్‌ను పోలిన హ్యూమనాయిడ్. దీని ధర 97,000 డాలర్లు... అంటే రూ.85 లక్షలే.

ఏం చేస్తాయి?: వంట,కాఫీ తయారీ, పెయింటింగ్, ఆటలు వగైరా.

### రోబో గర్భిణి

ఇక భవిష్యత్తులో ఆడవాళ్లే గర్భం దాల్చాలన్న అవసరం ఉండకపోవచ్చు. దానికీ మేమున్నాం అంటూ హ్యూమనాయిడ్ రోబోలు వచ్చేస్తున్నాయి.

ఎవరు?: సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ జాంగ్ కిఫెంగ్ ప్రపంచంలోని మొట్టమొదటి గర్భిణి రోబోను రూపొందించారు.

ఎలా?: మహిళలు ఎలాగైతే 9 నెలలూ గర్భం మోసి బిడ్డలను కంటారో ఈ రోబో కూడా అలాగే చేస్తుంది.

ఏంటిది?: ఇదంతా పూర్తిగా కృత్రిమ గర్భ సాంకేతికత. రోబో కడుపులో దీన్ని ఏర్పాటుచేస్తారు. ఇందులో బిడ్డ ఎదగడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేశారట. మహిళల్లో ఉమ్మనీరు ఎలా ఉంటుందో.. ఇందులోని అలాంటి ద్రవాన్నీ ఉంచారట. ఈ సాంకేతికత ఇప్పటికే పరిణత దశలో ఉంది. దీన్ని రోబో గర్భంలో ప్రవేశపెట్టడమే మిగిలి ఉందట.

కొత్తదా? అయితే ఇదేమీ కొత్తది కాదని జాంగ్ అంటున్నారట. గతంలో అపరిపక్వ దశలో ఉన్న గొర్రె పిల్లను ఇలాంటి కృత్రిమ గర్భంలోనే పెట్టి, ఒక పిల్లను సృష్టించారట. అది బతికే ఉందనీ.. ఇదీ అలాంటి ప్రక్రియే అంటున్నారాయన.

ఎప్పటికి?: వచ్చే ఏడాదికి సిద్ధమైపోతుందట.

ధర: సుమారు రూ.12.96 లక్షలు

భవిష్యత్తు: ఇదే నిజమైతే.. ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో ఊహించడం కష్టం. ఎందుకంటే.. మహిళలకు ఇక, గర్భధారణ కష్టమే ఉండదు. ఇక, ఎంతమంది పిల్లలనైనా రోబోలు కనొచ్చు. ఎవరి అండం, వీర్య కణాలతోనైనా రోబోల్లో ప్రవేశపెట్టి పిల్లలను పుట్టించవచ్చు. ఏమో.. ఏం జరుగుతుందో.. వేచి చూడాల్సిందే.

# ప్రాకృతిక ఉత్పాతాలా... మన పాపాలా?

హిమాలయాల్లో దారెత్తిస్తున్న ఆకస్మిక వరదలు

గ్లోబల్ వార్మింగ్‌తో కరిగిపోతున్న మంచు

సహజ ప్రవాహాలకు ఆటంకంగా నిర్మాణాలు



ప్రకృతి ఏదీ అట్టిపెట్టుకోదు. మనం ఏదిస్తే దాన్నే అంతకుమించి తిరిగిచ్చేస్తుంది. పర్వతాలకు ఇది మరింతగా వర్తిస్తుంది. అభివృద్ధి పేరుతో చేస్తున్న విధ్వంసానికి ప్రకృతి ప్రతిస్పందనగా తాజాగా దేశవ్యాప్తంగా సంభవిస్తున్న విపత్తులే ఇందుకు నిదర్శనం. వాతావరణ మార్పులకు మానవవ తప్పిదాలు తోడై హిమాలయాలను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఆగస్టు 5న ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్ ధరాలీ గ్రామాన్ని నామరూపాల్లేకుండా చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో ఇటీవల భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వాడ్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ బీభత్సానికి ఏకంగా 65 మందికి పైగా బలయ్యారు. తాజాగా కశ్మీర్‌లోని కథువాలోనూ అదే పరిస్థితి! భారీ పరిమాణం, నిటారుగా ఉండే స్వరూపం హిమాలయాల్లో ఆకస్మిక, తీవ్ర వరదలకు దారి తీస్తుంటుంది. వీటికి గ్లోబల్ వార్మింగ్ తోడైంది. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో తరచూ వరదలొస్తున్నాయి. అటవీ నిర్మూలన, భూ వినియోగంలో మార్పులు సమస్య తీవ్రతను పెంచుతున్నట్టు సైంటిఫిక్ రిపోర్ట్స్ అధ్య యనం తేల్చింది. ధరాలి వరదలకు హిమనీ సరస్సు విరుచుకుపడటమే కారణమని నిపుణులు అంటున్నారు. 2013లో కేదార్‌నాథ్‌లో వేలాది మంది బలైన వరదలకు హిమనీ సరస్సు ఉప్పొంగడమే కారణం. 2023లో న్యూకాజిల్ వర్సిటీ అధ్యయనం ప్రకారం 2006 నుంచి 2016 మధ్య ప్రపంచంలో ఏటా ఏకంగా 332 గిగాటన్నుల మంచు కరిగిపోయింది. దీనివల్ల 1990 నుంచి ప్రపంచవ్యాప్తంగా హిమానీ సరస్సుల సంఖ్య 50 శాతం పెరిగింది. ఇది దిగువ ఉండేవారికి పెను ముప్పేనని అధ్యయనం వెల్లడించింది. డేటాకే దిక్కు లేదు: భారత్‌లో వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ తదితరాలపై డేటా సేకరణ ఉంది. కానీ హిమాలయాలపై లేదు. ప్రత్యేకించి హిమనీనదాల ఔట్ బరస్ట్‌కు సంబంధించి అసలే లేదు. అక్కడ 28,000 సరస్సులున్నాయని హిమనీనద సరస్సులపై ఇస్రో జాబితా చెబుతోంది. 25 హెక్టార్లకంటే ఎక్కువ విస్తీర్ణమున్న సరస్సులనే ఇస్రో పర్యవేక్షిస్తోంది. ముప్పుకు కారణంగా మారుతున్న చిన్న సరస్సులెన్నో ఉన్నాయి. అభివృద్ధి పనులు, రోడ్లు, వంతెనల నిర్మాణం, ఆవాసాల విస్తరణ. ఇళ్ళు, హోటళ్ళు, లాడ్జీల వంటివి ప్రమాదాన్ని పెంచుతున్నాయి. ఇటీవల ప్రమాదం జరిగిన ధరాలిలో 1996లో నాలుగు భవనాలే ఉన్నాయి. ఇప్పుడక్కడ ఎటు చూసినా ఇళ్లు, లాడ్జీలు, దుకాణాలు, హోటళ్లు, రిసార్టులే! పైగా వాటన్నింటినీ వాలు ప్రాంతాల్లో నిర్మించారు! ఇది అత్యంత ప్రమాదకరమని హిమాలయాల్లో ప్రాకృతిక విపత్తులను అధ్యయనం చేస్తున్న జర్మనీ శాస్త్రవేత్త వోల్ఫ్‌గ్యాంగ్ ష్వాంగ్‌హార్ట్ తెలిపారు.

### అటవీ నిర్మూలన

2013లో కేదార్‌నాథ్ వరదల తర్వాత ఉత్తరాఖండ్‌ల నదీతీరాల వెంబడి నిర్మాణాలను నిషేధించారు. తర్వాత దాన్ని బేఖాతరు చేస్తూ భవనాలు, హోటళ్లను పునర్నిర్మించారు. పైగా జలవిద్యుత్ ప్రాజెక్టులు, జాతీయ రహదారుల ప్రాజెక్టుల కోసం పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఝూలా%-%జంగ్లా మార్గంలో 'చార్ ధామ్ పరియోజన'లో భాగంగా ఏకంగా 6 వేల హిమాలయ దేవదారు వృక్షాలను నరికేశారు. ఇందులో 10 కి.మీ. పరిధిలో నిషేధాలు నిషిద్ధం! దేవదారు వృక్షాల నరికివేత వల్ల వాలు ప్రాంతాలు అస్థిరమవుతాయని నిపుణులు హెచ్చరించారు.

# పాపికొండల్లో వైల్డ్ డాగ్స్

పెద్ద పులులను సైతం ఎదిరించే ధైర్యం ఈ కుక్కల సొంతం

ఆహారం కోసం నిరంతరం సంచారం



బుట్టాయగూడెం: అరుదైన జంతు జాలానికి నిలయమైన పాపికొండల అభయారణ్యంలో క్రూర జంతువులైన అడవి కుక్కలు (వైల్డ్ డాగ్స్) గుంపులుగా సంచరిస్తున్నాయి. ఇవి అటవీ ప్రాంతంలోని అనేక జంతువులను వేటాడుతుంటాయి. పులిని సైతం అడవి కుక్కలు భయపెట్టగలవని చెబుతుంటారు. అడవి కుక్కలు సంచరించే ప్రదేశాల్లో పులులు కూడా సంచరించవని.. వాటి ఉనికిని కనిపెట్టి తప్పించుకుని తిరుగుతాయని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. పరిమాణంలో ఊరకుక్కల కంటే కొంచెం పెద్దవిగా ఉండే వైల్డ్‌డాగ్స్ వాటి కంటే బరువు, శక్తి కలిగిన పెద్ద పులులను సైతం సమూహ శక్తితో తరిమికొట్టగలవు. అడవిలో సంచరించే అడవి పందిని ఈ వైల్డ్‌డాగ్స్ చిటికెలో వేటాడి ఆహారంగా మార్చుకుంటాయి. వాటి బరువుతో పోల్చుకుంటే ఎన్నో రెట్లు పెద్దవైన కణితి(సాంబార్ డీర్), మనిమేగం లాంటి పెద్ద జింక జాతి జంతువులను కూడా ఈ అడవి కుక్కల సమూహం వెంటాడి వేటాడతాయి. ఈ వైల్డ్‌డాగ్ గుంపులు ఒకే ప్రదేశంలో స్థిరంగా ఉండకుండా నిరంతరం వేర్వేరు ప్రాంతాలకు తిరుగుతూనే ఉంటాయి. ఇవి ఊర కుక్కల కంటే కాస్త పెద్దవిగా ఉంటాయి. వీటి తోకకు వెంట్రుకలు కుచ్చుగా ఉంటాయి. ఇవి యూరప్ దేశాల్లో నల్ల మచ్చలతో కనిపిస్తాయి.

### అభయారణ్యాల్లో అధికంగా సంచారం

అభయారణ్యాలుగా ఉన్న పాపికొండలు, నాగార్జున సాగర్, శ్రీశైలం అభయారణ్యం, గుండ్ల బ్రహ్మేశ్వరం అభయారణ్యంలో అడవి కుక్కల సంచారం ఎక్కువగా ఉందని వైల్డ్‌లైఫ్ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో కూడా అడవి కుక్కల సంచారం అధికంగా ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. పాపికొండల అభయారణ్యంలో సుమారు 200 కుక్కలకు పైగా గుంపులుగా సంచరిస్తున్నట్లు గుర్తించామని ప్రస్తుతం వాటి జాడ అల్లూరి సీతారామరాజు అటవీ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి పరీవాహక ప్రాంతాల్లో గ్రామాలు ఖాళీ అవుతున్న నేపద్యంలో ఇవి స్వేచ్ఛగా సంచరించడానికి మరింత అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### సమతుల్యతకు ప్రధాన భూమిక

వైల్డ్ డాగ్స్ జీవావరణ సమతుల్యతలో ప్రధాన భూమిక పోషిస్తుంటాయి. మాంసాహార జంతువులైన చిరుత పులి, పెద్దపులి, అడవి కుక్కల సంఖ్య తగ్గిపోతే వాటి ఆహార జంతువులైన వివిధ జంతువులు, జింకల సంఖ్య అమాంతంగా పెరిగి అడవిలోని వృక్షాలు తగ్గిపోతాయి. రైతులకు ఇబ్బంది కలిగించే అడవి పందులు, జింకల సంఖ్య పెరుగుదల ప్రమాదకరంగా మారకుండా నియంత్రణలో ఈ అడవి కుక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయని అధికారులు అంటున్నారు.